

నేటి దినపత్రిక
# సూర్య

శనివారం
9 డిసెంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల








# రైతుల కష్టాలు పట్టని సీఎం జగన్‌రెడ్డి

- రైతులకు నష్టపరిహారంగా హెక్టారుకు రూ.40వేలు ఇవ్వాలి
- ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని సీఎం మన దౌర్భాగ్యం
- విపత్తు సమయంలో రైతులకు పరిహారం తగ్గించడం సిగ్గుచేటు
- సకాలంలో నీరందించి ఉంటే పంటలు చేతికొచ్చేవి
- సాగు నీరందించే విషయంలో ఆలస్యం వల్లనే తీవ్ర నష్టం
- పది రోజులుగా తుపాను హెచ్చరికలు చేసినా చర్యల్లో పూర్తి విఫలం
- ధాన్యాన్ని నింపుకునేందుకు చిరిగిన గోతాలు అందించిన ప్రభుత్వం
- బాధ్యత లేని ప్రభుత్వంపై ఆదుకునే వరకు పోరాడాలి
- వేమూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన అధినేత చంద్రబాబు

అమర్తలూరు (భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపాను కారణంగా డెల్టా ప్రాంతంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకుని హెక్టారుకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను శుక్రవారం



పరామర్శించేందుకు వేమూరు నియోజకవర్గంలోని కూచిపూడి, పెదపూడి, అమృతలూరు, గోవాడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించి రైతులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం అమృతలూరులో రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో తుపాను కారణంగా 90 వేల ఎకరాల్లో మిగతా 7లో



12 లో...

## అన్నదాతను ఆదుకోండి

- నీటిలోనే పంట పొలాలు, దెబ్బతిన్న పంటలు
- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి
- తక్షణమే పరిహారం అందేలా చూడాలి
- బోట్లు, వలలు దెబ్బతిన్న మత్స్యకారులను ఆదుకోవాలి
- నియోజకవర్గంలో దొంగ ఓట్లను నియంత్రించండి
- కలెక్టర్ దినేష్‌కుమార్‌కు దామచర్ల జనార్ధన్ వినతి

# పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

- వచ్చే ఖరీఫ్ నాటికి ప్రతి ఒక్కరికి బీమా చెల్లింపులు
- చంద్రబాబు 35 లక్షల మందికి ఇస్తే, నేను 55 లక్షల మందికి బీమా సొమ్ము అందజేశాం
- బాపట్లలో రైతులతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పాత నందాయపాలెం తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించన సందర్భంగా బాధితులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వానికి, మీ బిడ్డ ప్రభుత్వానికి ఎంతో వ్యత్యాసం ఉంది. గతంలో ఏదైనా విపత్తు సంభవించగానే ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చి ఫొటోలకు ఫోజులు ఇచ్చి మీడియాతో ఏవో కబుర్లు చెప్పి వెళ్లిపోయేవారు. కానీ మీ బిడ్డ అలా చేయడు. మనకు



ఉన్న వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఉపయోగించుకుని, కలెక్టర్ వ్యవస్థ ద్వారా జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని మీ బిడ్డ ఆదే శాలు ఇస్తున్నాడు. వారం తర్వాత మీ బిడ్డ క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలు అధికారులు తీసుకు న్నారా? పరిహారం అందిందా అని ప్రజల్ని అడిగి తెలుసుకుంటున్నాడు సీఎం జగన్. ప్రతి రైతన్నకు నేను చెప్పేది ఒక్కటే.. ఎవరైనా మీకు ఇన్సూరెన్స్ రాదు, రాయితీ రాదు అని అంటే వారి మాటలు అస్సలు నమ్మవద్దు. ముఖ్యంగా మిగతా 3లో



6 లో...

## డికె పట్టా భూముల పంట గణన చేపట్టాలి

- దళిత రైతుల పట్ల వివక్ష తగదు
- జగన్‌రెడ్డి పదేపదే చెప్పే రైతు ప్రభుత్వం ఇదేనా: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



3 లో...

## పాలకుల నిర్లక్ష్యం.. గుండ్లకమ్మ సాక్ష్యం

- వరద నీటిలో కొట్టుకుపోయిన ప్రాజెక్టు గేటు
- గత ఏడాది ఇదే తరహాలో కొట్టుకుపోయిన మూడో నెంబరు గేటు
- ఇంత వరకు గేటు పెట్టలేకపోయిన పాలకులు

## 398 వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 398 వ రోజు జంగా చిన్న వీరయ్య (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## సిబిజెడ్ చర్చ్ క్రిస్మస్ కేరాల్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సి బి జెడ్ చర్చి ఆవరణలో క్రిస్మస్ కేరల్స్ ను కేరల్స్ కన్వీనర్స్ వై డి. దాస్, ఎం. వేణు ఆధ్వర్యంలో స్థానిక సంఘ కాపరి రేవ. ఎం. పవిత్ర కుమార్ ప్రార్ధనతో ప్రారంభించబడినది.

ఈ సందర్భముగా సి బి జెడ్ చర్చ్ సంఘస్తులైన వారి గృహములను దర్శించి క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి. ప్రేమ్ చంద్, జె ఎస్. హెర్బర్ట్, జె. క్రిష్టాఫర్, రె వ. డి ఎం. రాహుల్ దేవ్, రె వ. కే జి ఎస్. శుభకర్, ఎం. ప్రభుదాస్, ప్యాడిసన్ పేట యూత్, సి బి జెడ్ చర్చ్ యూత్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## అందరికీ పథకాలు అందజేస్తున్నాము



రేపల్లె, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి పథకాన్ని అర్హత అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని గ్రామ వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కనపర్తి రవికిరణ్ అన్నారు శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలు కూడా పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని ఆయన తెలిపా రు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో కె.శివ పార్వతి,బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్,రేపల్లె మండలం ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి దాసరి పుష్పకుమారి, సెక్రెటరీ యార్లగడ్డ రామయ్య,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గ్రామ ప్రజలు,ఏఎన్ఎం స్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతం వేగేశన ఫౌండేషన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల పట్టణం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల సూర్య కాళీ ఫంక్షన్ ప్లాజాలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దైవజనుల సెమీ క్రిస్మస్ 2023 వేడుకలలో ముఖ్య ప్రసంగికులు మృత్యుంజయ దైవసందేశం అందించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు దైవ జనులు, తెలుగుదేశం పార్టీ నాయకులుక్రిస్మస్ కేక్ కట్ చేసి,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా గత 8సంవత్సరాలనుండి అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నాం.దైవజనులకు ఇలా సేవ చేసుకోవడం దేవుడు నాకు ఇచ్చిన అదృష్టం అన్నారు. ఈ నెల 19వ తేదీన గ్రాండ్ క్రిస్మస్ వేడుక విలియం బూత్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహిస్తున్నామని అందరూ తప్పకుండ వచ్చి ప్రభు సందేశం విని ఆశీర్వాదం పొందాలన్నారు. మీ ఆశీర్వాద బలమే నన్ను ఇలా నడిపిస్తున్నదని రాబోయే రోజుల్లో మీరు అందరూ నా వెంట ఉండి బలం చేకూర్చాలన్నారు. అనంతరం గ్రాండ్ క్రిస్మస్ వేడక గోడ ప్రతులను ఆవిష్కరించారు.దైవ జనులందరికి దుస్తులు పంపిణి చేసి, కానుక అందజేశారు. అనంతరం దైవ జనులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ దైవ జనులు, తెలుగు దేశంపార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సంపూర్ణ మిశ్రమ దాన పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల మిచ్చాను తుఫాను ప్రభావ ంతో తీవ్రత ఎక్కువగా ఉన్న మండలాలలో పశువులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉచితంగా దానాలు అందిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు(డి.డి) డాక్టర్ వై కేదారేశ్వర్ తెలిపారు శుక్రవారం రేపల్లె మండలంలోని పెటేరు పంచాయతీలో రైతులకు ఉచిత దానాను అందజేశారు.ఈ సందర్భంగా ఉపసంచాలకులు మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో తుఫాన్ తీవ్రత ఎక్కువగా వున్నా మండలాలు లో వున్నా పశుపోషకులు పశువులు మేతకు ఇబ్బంది పడకుండా మూగజీవాలా పట్ల ఎంతో పెద్ద మనసు తో ప్రభుత్వం ఉచిత సంపూర్ణ మిశ్రమ దానాను రైతులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. రేపల్లె మం డలానికి 15 టన్నుల దానాను కేటాయించడం జరిగింద న్నారు. గ్రామ వైయస్సార్ పార్టీ కన్వీనర్ కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమ ణ రావు సహాయ సహకారాలతో పశు సంవర్ధక శాఖ జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి వారు పశువులు కు ఉచిత సంపూర్ణ మిశ్రమ దాణను రైతులు కు అందించడం గర్వించ దగిన విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఏ కుటుంబం కూడా ఇబ్బందులు పడకూడదని దృఢ సంకల్పంతో అందరికీ డబ్బులు నిత్యవసర వస్తువులను కూడా పంపిణీ చేశారని అదే క్రమంలో పశువులను కూడా మేతలేక ఇబ్బంది పడకూడదని దానాను అందిచడం ఎంతగానో పశువుల పట్ల ప్రేమను కనబరిచారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. జి. నరేం ద్ర బాబు, వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకర్, బొబ్బ ర్లంక పశువైద్యాధికారి డాక్టర్. పి. మీనాక్షి దేవి , మండల పశువైద్యాధికారి డాక్టర్. ఎ. ప్రవీణ్ కుమార్, ఆర్.బి.కె ఇంచార్జి మోర్ల హరిత, గోపాలమిత్ర మోర్ల బాబురావు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు ఉపాధి హామీ పథకం పరిశోధన పై డాక్టరేట్



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాలలో అనగారిన సమూహాలపై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రభావం ఎంతవరకు ఉందని పరిశోధన నిమిత్తం సమర్పించిన వ్యాసం పై నగరం మండలం బెల్లం వారి పాలెం గ్రామానికి చెందిన దాసరి ఏడుకొండలు కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీ.హెచ్. డి పట్టా ను ప్రధానం చేసింది .భారతదేశంలోని అనగారిన సమూహాలపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య త్రిమూర్తి రావు పర్యవేక్షణలో జరిపిన అధ్యయనానికి ఏడుకొండలు కు డాక్టర్ పట్టాను అందజేశారు. ఏడుకొండలు నిరుపేద కుటుంబంలో జన్మించి అటు జీవనంతో ఇటు చదువుతో పోరాడుతూ ఎక్కడా కూడా చదువు పట్ల అశ్రద్ధ వహించకుండా కూలి పనులు చేసుకుంటూనే సోషల్ సైన్స్ లో పీజీ చేసి తనలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీశారు. దీంతో ఆచార్య త్రిమూర్తి రావు చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ చదువు పట్ల మక్కువతో డాక్టరేట్ సాధించిన ఏడుకొండలు గ్రామస్తులు స్నేహితులు అభినందించారు.

# రైతలను వెంటనే ఆదుకోవాలని జెల్ది భాగ్య శ్రీధర్ డిమాండ్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి అని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు జే బి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మండల పరిధిలోని అప్పికట్ల, గుడిపూడి ప్రాంతాలలో తుఫాను ప్రభావం వలన నష్టపోయిన పంటల ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తుఫాను ప్రభావం వలన రైతులకు ఆపారా నష్టం వాటిల్లిందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా నష్టపోవడం జరిగింద న్నారు. ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం పంట నష్టపరిహారం కింద ఒక ఎకరా కు రూ . 20వేల రూపాయలు తగ్గకుం డా ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మిర్చి, పొగాకు, పత్తి, మిను ములు, కంది పంటలు భారీ వర్షాలకు పూర్తిగా తడిసిపోయి నీట మునగడం వలన రైతన్నలకు అపార నష్టం ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టి, పంట నష్టపోయిన రైతులకు పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ పరం గా అందవలసిన సహాయాన్ని వెంటనే రైతులకు అందిం చవలసింది గా శ్రీధర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరా వు, డేవిడ్ తదితరులు దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన వారిలో ఉన్నారు.

# టీచర్లకు నవంబర్ నెల జీతాలు వెంటనే చెల్లించాలి: ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య




బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమైక్య నిర్వహించిన పత్రిక సమావేశంలో చైర్మన్ బి. శ్రీనివాసరావు,జనరల్ సెక్రటరీ సిహెచ్ టీవీ సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నేటికీ నవంబరు నెల జీతాలు అందక, వేల మంది ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొందరు పెన్షనర్లకూ నవ ంబరు నెల పింఛను రావాల్సి ఉంది. కొత్త నెల ప్రారం భమై వారం రోజులు దాటిపోయినా, జీతాలు దక్కని పరిస్థితి కొనసాగుతోంది. ఉపాధ్యాయులు డిసెంబర్ 8వ తేదీ వచ్చినా జీతాలు అందక చాలా ఇబ్బందులు పడుతు న్నారు. ఏ ఒక్క నెలలోనైనా ఒకటో తారీకున జీతం అందుతుందేమోనని ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులు, ఉపాధ్యాయులకు అదో కలగా మారిపోయింది. 2సంవత్సరాలు గా ఉపాధ్యాయుల జీతాలు ప్రతి నెలా 7-15 తేదీల్లో చెల్లించడం ప్రభుత్వా నికి అలవాటుగా మారింది. 1వ తేదీ న ఉద్యోగులు ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించక పోవడం ప్రభుత్వం అసమర్థత కిందికి వస్తుంది. ఉపాధ్యాయుల కుటు ంబ అవసరాలు, పిల్లల ఫీజులు, అద్దె తదితర అవసరాలను దృష్టిలో పెట్టుకొ ని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యా యుల జీతాలు చెల్లిం చాలి. ప్రతి నెలా ఉపా ధ్యాయులకు 1వ తేదీన జీతాలు చెల్లిం చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని కోరారు.

# రైతులకు నష్టం హృదయ విదారకం

**ఉత్తరపాలెంలో రైతులతో మాట్లాడిన చంద్రబాబు - రైతుల్ని పరామర్శించి, ధైర్యం చెప్పడానికి వచ్చా**





నగరం, మేజర్‌న్యూస్: ఎక్కడ చూసినా హృదయ విదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి, కిలోమీటర్ల కొలది దారి వెంబడి చేతికొచ్చే పంట నీట మునిగి ఉండటంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ముఖ్యమంత్రికి కాస్తో, కూస్తో నాలెడ్జ్ కూడా లేదు, ఉంటే రైతులు నష్టపోకుండా చూసేవాడన్నారు. లక్షలాది మంది రైతులు నష్టపోయారు, వారు మళ్లీ కోలుకోవడానికి సమయం పడు తుంది. హుదూద్, తిత్లీ, హరికేన్ తుఫాను రాకుండా చేయలేం కానీ.... ప్రాణ నష్టం, ఆస్తి నష్టం మాత్రం తగ్గించగలిగామన్నారు. నాడు పది రోజుల పాటు తుఫాను ప్రాంతాల్లోనే ఉండి ప్రజల కష్టాలు తీర్చాను, నా బాధ్యతను మరచిపోలేదు. ఈ ప్రభుత్వానికి అడుగడుగునా నిర్లక్ష్యం అహంకారం వెరసి రైతుల పాలిట శాపంగా మారింది. తెలుగుదేశం హయాంలో పట్టిసీమ తెచ్చి రైతులను ఆదుకున్నాను. 13 లక్షల ఎకరాలకు నీరందించాలని 10 నెలల్లో పట్టిసీమ పూర్తి చేశాను. పంటలు కాపాడిన పార్టీ తెలుగుదేశం అని గుర్తుచేశారు.

దుగ్గిరాలలో బసవ పున్నయ్య అనే రైతు 7 ఎకరాల్లో వరి ధాన్యం వేసి తుపానుతో నష్టపోయి, ఆదుకునే దిక్కులేక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. ఫసల్ బీమా పథకాన్ని ఈ ప్రభుత్వం రద్దు చేసింది. ఫసల్ బీమా కింద పంటల బీమా వచ్చేది. కేంద్రం 33 శాతం నిధులిస్తే రాష్ట్రం 33 శాతం ఇచ్చేది, ఆతరువాత బ్యాంకులు ఇన్సూరెన్స్ ఇచ్చేవి. ఇన్సూరెన్స్ వచ్చి వుంటే.. ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరిగి ఉండేది కాదన్నారు. 16 మందికి ఒక ఎకరా ఫసల్ బీమా రికార్డు చేశారంటే సిగ్గుచేటన్నారు.

నాలుగున్నరేళ్లుగా రైతుల జీవితాలతో ఆడుకున్నాడు. పంటలకు నీరు ఇవ్వలేదంటే రైతుల మీద కేసులు పెడతారు.

మురికి కాలువ తీయ లేదంటే వారిపై కేసులు రోడ్లు, ఇరిగేషన్, వ్యవ సాయ శాఖలను విధ్వంసం చేశారు. రాజధాని లేకుండా చేసి ఉసురు పోసుకున్నారు. చివరకు గోనె సంచులు కూడా ఇవ్వలేని ముఖ్యమంత్రిని ఏమనాలి? ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం ఏర్పడిందో చెప్పలేని ప్రభుత్వమిది. జగన్‌ను ప్రశ్నిస్తున్నా... ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది? ఎంత మంది రైతుల పంటలకు బీమా చేశారు? ఎంత నష్ట పరిహారం ఇస్తారు? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం





**మొదటి పేజీ తరువాయి** ఈ రెండు పత్రికల్లో వచ్చే వార్తలను అసలు నమ్మవద్దు. మీ బిడ్డ మీకు మంచే చేస్తాడు తప్పా చెడు చేయడు. వచ్చే ఖరీఫ్ నాటికి ప్రతి ఒక్కరికీ బీమా చెల్లింపులు జరుగుతాయి. ఈ నాలుగేళ్లలో ఇదే విధంగా చేశాం. ప్రీమియం ప్రభుత్వం చెల్లించి రైతులకు బీమా ఇస్తున్న చరిత్ర ఈ ఒక్క ప్రభుత్వానికే ఉంది అని అన్నారు. సీఎం.చంద్ర



బాబు పాలనలో అయిదేళ్లు కరువు కాటకాలే. అయినా కూడా ఆయన ఇచ్చిన బీమా కేవలం 35 లక్షల మంది రైతులకు రూ.3400 కోట్లు మాత్రమే ఇచ్చారు. అదే మీ బిడ్డ హయాంలో రైతులకు ఇచ్చిన బీమా సొమ్ము రూ.7800 కోట్లు, 55 లక్షల మంది రైతులకు ఇచ్చాం. ఇవి కేవలం నాలుగేళ్లకి మీ బిడ్డ చెల్లించిన బీమా నగదు మాత్రమే అని తెలిపారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టొయోటా కిర్లోస్కర్ మోటర్ సహాయక చర్యలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక కస్టమర్ మద్దతు చర్యలను టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రారంభించింది. తమ కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి , కాకినాడ, గుంటూరు) ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. టికేఎం దాని డీలర్ భాగస్వాంతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా టొయోటా సుషో ఇన్సూరెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది. టొయోటా కస్టమర్లు టొయోటా హెల్ప్‌లైన్ డెస్క్ ద్వారా ఏదైనా సహాయం కోసం సంప్రదించవచ్చని, 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. లాన్సన్ టొయోటా కాల్ సెంటర్ 044-40008000బీ హర్ష టొయోటాకాల్ సెంటర్ 044-39997999, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల వారీగా లక్ష్మి టొయోటా విజయవాడ 91-7331100587బీ గుంటూరు 91-7331100725 ఒంగోలు 91-7331100750 హర్ష టొయోటా: నెల్లూరు 91-9704567129/ 9704 567120 తిరుపతి 91-8008203669/8008203869 అందుబాటులో ఉంటాయి.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

**28వ డివిజన్‌లో పర్యటించిన జన చైతన్య యాత్ర బృందం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 56వ రోజు ఒంగోలులోని 28వ డివిజన్ లో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ముఖ్యంగా జనసేన పార్టీ జనచైతన్య యాత్ర బృందం ముందు తీసుకొని వచ్చిన సమస్య ఒక్కటే మున్సిపల్ యంత్రాంగం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల,రాయని రమేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి,ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, జనసేన నాయకులు చెన్ను నరేష్, చంగలశెట్టి రాఘవ, పఠాన్ కాలేషా, నరసింహారావు, ఉంగరాల వాసు, తాటిపత్రి జాన్, తదితరులు పాల్గొన్నారు.

## మోడి పాలనతో దేశం సుభిక్షం:యోగయ్య యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కేంద్ర పథకాలు అమలు జరుగుతున్నాయని బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. ప్రధాన మంత్రి అభిజిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఒంగోలు రూరల్ మండలం మండవవారి పాలెంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్న సభలో యోగయ్యయాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గం శ్రీనివాసరావు, పువ్వాడ దామోదర్, బొద్దులూరి ఆంజనేయులు, కటారి సుధాకర్ యాదవ్, తిరుమల, మిరియం శ్రీనివాసరావు యాదవ్, రాజు యాదవ్, తిరుమల శెట్టి శ్రీరాములు, ప్రసాద్, ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి...
## గుండ్లకమ్మ సాక్ష్యం....!!

- వరద నీటిలో కొట్టుకుపోయిన ప్రాజెక్టు గేటు
- గత ఏడాది ఇదే తరహాలో కొట్టుకుపోయిన మూడో నంబరు గేటు
- ఇంత వరకు గేటు పెట్టలేకపోయిన పాలకులు
- మరో గేటు కొట్టుకుపోవడంతో దిగువ గ్రామాల ప్రజలు భయాందోళన
- వృధాగా సముద్రంలోకి వెళ్తున్న గుండ్లకమ్మ నీరు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం మన గుండ్లకమ్మ ప్రాజెక్టు. ప్రజలు, రైతుల క్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం అయితే ఇలా వ్యవహరించేది కాదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిచౌంగ్ తుఫాన్ దాటికి ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయింది. గత ఏడాది క్రితం ఇదే తరహాలో మూడో నంబరు గేటు కొట్టుకుపోయింది. అప్పటి నుండి ఆ గేటు మరమ్మత్తులు చేయించలేకపోవడం ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం. మళ్లీ వర్షాల దాటికి ఇప్పుడు మరో గేటు కొట్టుకోవడంతో దిగువ గ్రామాల ప్రజలు ఆందోళణ చెందుతున్నారు. పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలికాక తప్పడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గేటు మరమ్మత్తులు చేయించడంటూ ప్రతిపక్షాలు ఆందోళనలు చేసినప్పటికీ పాలకుల్లో ఎలాంటి చలనం రాలేదు. దీంతో మరోసారి వారి నిర్లక్ష్యానికి కేరాఫ్‌గా మళ్లీ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయింది. దీంతో ప్రాజెక్టు నుండి దిగువ ప్రాంతానికి నీళ్లు ఉరుకులెత్తుతుంది. ప్రాజెక్టులో నిల్వ చేసుకున్న నీళ్లు మొత్తం వృధాగా సముంద్రంలో



కలిసిపోతోంది. దీంతో పాలకులు, ప్రభుత్వాధికారుల తీరుపై విపక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాజెక్టు దిగువ గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హెచ్చరిక**

గుండ్లకమ్మ ప్రాజెక్టు దిగువ భాగంలో ఉంటున్న నదీ పరివాహక గ్రామస్తుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హెచ్చరించారు. మిచౌంగ్ తుఫాన్ దాటికి ఇటీవల కురిచిన వర్షాలతో ప్రాజెక్టులో 2 టీఎంసీలకు పైగా నీరు చేరింది. దీంతో ప్రాజెక్టు రెండో నెంబర్ గేటు కింది భాగంలో ఉన్న 2 ఎలిమెంట్స్ కొట్టుకుపోయాయని తెలియజేశారు. యుద్ధ ప్రాతి పదికన పెడుతున్న ఇంజనీరింగ్ అధికారులు స్టాప్ లాక్స్ పెడుతున్నారని తెలిపారు. ప్రాజెక్టులో మరో 1.5 టీ.ఎం.సీ.ల నీరు ఉంటుంది. నీటి లభ్యతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గేట్ల మరమ్మతుల కోసం రూ.9 కోట్లుతోతో టెండర్లు పిలిచామని పత్రికా ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు.

## కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఇంద్ర భూపాల్ రెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్ నందు ఆదివారం నిర్వహించనున్న కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్లలో ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిష్టాత్మకంగా సంవత్సరానికి రెండుసార్లు పేదలను ఆదుకునేందుకు కంటి వైద్య శిబిరాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన పేద ప్రజలను ఆదుకునేందుకు కంటి చూపు మనిషికి ప్రధానమని అటువంటి వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిష్టాత్మంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాకిట్లు మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు సచివాలయాల సిబ్బందికి అందజేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో కిట్లు పంపిణీ చేసిన అనంతరం యంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధిచేసి గ్రామీణస్థాయిలో క్రీడాకారులకు గుర్తింపు తీసుకువచ్చి క్రీడానైపుణ్యాన్ని పెంపొందించి దేశంలో రాష్ట్రానికి తగిన గుర్తింపు లభించే విధంగా ఆడుదాంఆంధ్రా పేరుతో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణస్థాయిలో క్రీడలు నిర్వహించనున్నారని సచివాలయం సిబ్బంది తమ సచివాలయాల పరిధిలో ఆసక్తిగల క్రీడాకారులను గుర్తించి అవగాహన కల్పించి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు, ఇఓపిఆర్డీ సుందరరామయ్య, సీనియర్ అసిస్టెంట్ రమేష్, జిల్లా సర్పంచుల సంఘం కార్యదర్శి బొట్లా చిరంజీవి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలపై విశ్వాసం పెంచాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాలలో సచివాలయ సిబ్బంది ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వసేవలు అందించి పరిపాలనపై ప్రజలకు నమ్మకం కలిగించాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులకు పరిపాలన విధానంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేసినపుడు ప్రభుత్వం మీద అధికారుల మీద నమ్మకం ఏర్పడుతుందని అదేవిధంగా సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండీ సేవలు అందించాలని ప్రభుత్వ సేవలను భాద్యతగా నిర్వర్తించినపుడు ప్రజలకు విశ్వాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి యం.వెంకటేశ్వర్లు, ఇఓపిఆర్డీ సుందరరామయ్య, ప్రజాప్రతినిధులు చిరంజీవి, జె.తిరుపాలు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మండల టిడిపి అధ్యక్షులు కామని డిమాండ్



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్ డిమాండ్ చేశారు. బాపట్ల మండలం భర్తీపాడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటనకు నిరసనగా శుక్రవారం టంగుటూరు ట్రంకు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. తెలుగుజాతి కీర్తిని ప్రపంచం నలుమూలల చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్‌కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ విగ్రహాలు అధికారుల అనుమతితో ఏర్పాటు చేశామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో అనేక చోట్ల ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చారని ఆవేదన తెలిపారు. అహంకారం, ఆవేశముతో రాష్ట్రాన్ని పరిపాలిస్తే తెలంగాణలో కెసిఆర్‌కు పట్టిన గతే జగన్కు పడుతుం దని విజయకుమార్ హెచ్చరించారు. సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహా నాయకుల విగ్రహాలను కూల్చటము దుర్మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామని నాగ శ్రీను, ధర్నాసి బ్రహ్మానందం, ఉమామహేశ్వరరావు, చౌదరి, ఎం.వెంకట్రావు, టి.రమేష్, దయానంద, సుధాకర్, నాగేంద్రరావు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి రైతులకు పశు దాణా పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన తుఫాను కారణంగా పశువులను మేపే రైతులు మేత కోసం ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత మిశ్రమ దాణా అందిస్తుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం బొబ్బర్లంక పశు వైద్యశాల ఆవరణలో విశ్వేశ్వరం పంచాయతీ రైతులకు దాణా ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలో గల పశువులను జీవనాధారం చేసుకుంటూ జీవించే ప్రతి రైతుకు 25 కేజీల మిశ్రమ దానాన్ని అందజేస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలోని రైతులను విచారించి అర్హులైన ప్రతి ఒక్కరికి పశు దాణా అందిస్తామని డాక్టర్ తెలిపారు .విశ్వేశ్వరం గ్రామ సర్పంచ్ కర్రి శివమల్లేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తుఫాను వచ్చిపోయిన వెంటనే పునరావస కేంద్రంలో ఉన్న బాధితుల కు ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులను అందించడమే కాకుండా పశువులకు దాణా అందించడం గర్వం చదగిన విషయం అన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవివెం కటరమణా రావు సహకారంతో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి దాణా అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బర్లంక పశు వైద్యాధికారిని డాక్టర్ పి మీనాక్షి దేవి, గోపాలమిత్ర గొట్టిపాటి దేవర్ధనరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోవిలంపాడులో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్ఠానం,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో ప్రకటించిన బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం కనిగిరి మాజీఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనలతో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆదేశాల మేరకు పంచాయితీ టిడిపి అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా సమక్షంలో శుక్రవారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురికి తెలుగుదేశం అధిష్ఠానం ప్రకటించిన మినీఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రజాసంక్షేమ పథకాలు గురించి వివరించి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడానికి ప్రజలు సహకరించాలని అదేవిధంగా ప్రజాసంక్షేమ పథకాలను బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ ద్వారా ప్రకటించిన తెలుగుదేశంకు అండగా నిలబడి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. అనంతరం గ్రామంలో తెలుగుదేశం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాజీని తొలగించాలని తహశీల్దార్‌కు వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రభుత్వ ఖాజీగా పని చేస్తున్న షేక్ నాయబ్ రసూల్‌ని తొలగించాలని గిద్దలూరు పట్టణంలోని అన్ని మసీదుల పెద్దలు మండలంలోని మసీదు పెద్దలు పెద్ద మసీదు నుండి ర్యాలీగా తాలూకా ఆఫీస్ వెళ్లి తహసిల్దార్‌కి వినతి పత్రం అందిస్తూ ఖాజీ నాయబ్ రసూల్ నికా పుస్తకాల కొరకు 4వేలు, 6వేలు, 7వేలు వసూలు చేస్తున్నాడన్నారు. అలాగే బీసీ ఈ కులం సర్టిఫికెట్ల కొరకు విద్యార్థులు, బీదవారు, విడో పర్సన్స్ దగ్గర నుండి 200 రూపాయల నుండి 500 రూపాయల వరకు వసూలు చేస్తున్నాడని, డబ్బులు ఇవ్వకపోతే సర్టిఫికెట్లు ఇవ్వడు. ప్రభుత్వ ఖాజీ రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా నిర్వహిస్తూ ఉన్నాడు ఎక్కడో జరిగిన వేరే ప్రాంతంలో వివాహములకు దొంగ పెళ్లిళ్లకు వేల రూపాయలు డబ్బులు తీసుకొని మ్యారేజ్ సర్టిఫికెట్స్ ఇస్తుంటాడు ముఖ్యమైన విషయం ఇతను గజిటెడ్ ఆఫీసర్ లాగా గ్రీనింకుతో సంతకం పెడుతుంటాడు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా, షేక్ మహబూబ్ హుస్సేన్, షేక్ మహబూబ్ పీరా, సేద అప్సర్ బాషా, పి.ఆదం ఖాన్, షేక్ దాదా, షేక్ గపూర్, షేక్ ఖాదర్ వలీ, షేక్ సయ్యద్, షేక్ సలీం, షేక్ ఖాదర్బాషా పి మహబూబ్ ఖాన్, షేక్ సుకూర్, షేక్ వలి, షేక్ నన్నేవాలి, డి.దస్తగిరి, షేక్ వలి, షేక్ ఆశిక్, షేక్ రసూల్, షేక్ బాషా, షేక్ అలీ, అన్ని మసీదుల ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన డిసిఎంఎస్ ఛైర్ పర్సన్



రేపల్లె, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తూ బాపట్ల జిల్లా కర్లపాలెం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా డి.సి .ఎం.ఎస్ ఛైర్ పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్ కలసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## పంచాయతీ కార్మికులకు ఘన సత్కారం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామంలో పంచాయతీకి సంబంధించి కార్మికులు చేస్తున్న పనిని గుర్తించి ఆ గ్రామ సర్పంచ్ షేక్ మనీషా బాషా పంచాయతీ కార్మికులకు శుక్రవారం నిర్వహించారు. చేస్తున్న పని ఒక్కరోజు గ్రామంలో పలు వీధుల్లో ఊర్చకపోయినా ములుగు కాలువలో మురుగు నీళ్లు తొలగించక పోయినా ఇళ్లను చెత్తాచెదారం బయటకు తరలించకపోయినా గ్రామాలు దుర్వాసన చెందుతాయని అది చేసే పని పంచాయతీ కార్మికులేనని ఆ పని వారి తప్ప ఎవరూ చేయలేరని కావున వాని గుర్తించామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రామకృష్ణ మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరికి సిబ్బందిని గ్రామాల్లో ఉన్న సర్పంచ్లతో పాటు సచివాలయ సిబ్బంది కూడా గుర్తిస్తారని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు. ఘనంగా సత్కరించిన పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ మా వృత్తి మా పని చేసుకోవడం తప్ప ఏమి కాదని కానీ మమ్మల్ని గుర్తించినందుకు పంచాయతీ సర్పంచ్ మనిషా బాషాకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ బాధితురాలికి అప్పగింత

**- ఎస్సై నాగమల్లేశ్వర రావు**




అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామానికి చెందిన అటూకుర రమణమ్మ తమ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకొని సదరు విషయమును అర్ధవీడు పోలీస్ స్టేషన్ నందు తెలుపగా అర్ధవీడు ఎస్సై వి.నాగ మల్లేశ్వర రావు, కానిస్టేబుల్ బాషాలు ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను రికవరీ చేసి శుక్రవారం 8న బాధితురాలికి అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించడంతో ఎస్సై వి.నాగమల్లేశ్వర రావుకి బాధితు రాలు అటూకుర రమణమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం కనిగిరి ప్రాంతంలోని అన్నిసెక్షన్లకు చెందిన విద్యుత్ సిబ్బంది ఒంగోలు విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ఆకస్మికదాడులు నిర్వహించి పలువురికి రుసుం విధించారు. ఈ సందర్భంగా మండలంలో పలుగ్రామా ల్లో ఆకస్మికంగా దాడులు నిర్వహించి తనిఖీ చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న పలువురు వినియో గదారులకు 2,23,000 రూపాయలకు పైగా అపరాధ రుసుం విధించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమంగా విద్యుత్ వినియోగించడం నేరమని అలాంటి వారిమీద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఒంగోలు విజిలెన్స్ ఇఇ తోటశ్రీనివాసరావు, కనిగిరి ఇఇ మాకినేని హరిబాబు, పామూరు డిఇఇ శ్రీకాంత్, స్థానిక ఎఇ రామ్మోహనరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ పరిధిలో ఉచితంగా మందులు పంపిణీ



జరుగమల్లి, మేజర్‌న్యూస్: ఇకనుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాక గ్రామాల్లో ఉన్న సచివాలయంలో ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వాటిని ప్రతి ఒక్కరూ స్వదినియో గం పరుచుకోవాలని ఎంపీడీవో పి.రామకృష్ణ అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని కామేపల్లి సచివాలయం పరిధిలో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం వైద్య అధికారిణి జి.రే ష్మి, సూపర్వైజర్ బాబురావు, పంచాయతీ సర్పంచ్ షేక్ మనీషా, గ్రామ నాయకుడు షేక్ బాషా, చంటి, ఆదినారా యణ, పంచాయతీ కార్యదర్శి కే.గీత పాల్గొన్నా రు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం దుర్మార్గం



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని బాపట్ల జిల్లాలోని బర్తిపూ డి గ్రామంలో అల్లరి మూకలు గురువారం అర్ధరాత్రి విధ్వంసం చేయడం దుర్మార్గం అని టిఎన్ఎస్వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు ఖండించారు. తెలుగువారి ఆరాధ్యదైవం అయినటువంటి ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం మహనీయుల పట్ల అగౌరవంగా వ్యవహరించడం అవుతుందన్నారు.

# కేంద్ర పథకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు

**- కామేపల్లి సర్పంచ్ మనీషా**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పేద ప్రజలకు ఇప్పటివరకు 18 రకాల స్కీములు ప్రవేశపెట్టినట్టు కామేపల్లి సర్పంచ్ షేక్ మనీషా పేర్కొన్నారు శుక్రవారం మం డల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్ర మం నోడల్ అధికారి ఎం అంజలీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో పి.రామకృష్ణ పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడు తూ సెంటర్ గవర్నమెంట్ స్కీం ఈ మండలంకు ఎంతో ఉపయోగపడ్డాయ ని మరోసారి గుర్తు చేసి అయితే వాటిని వినియోగించుకోవాలన్నారు. కామేపల్లి సర్పంచ్ షేక్ మనిషా మాట్లాడుతూ ఈ గ్రామంలో సెంటర్ గవర్నమెంట్ స్కీములు ఎంతమంది లబ్ధి పొందారు వాటి వివరాలు మీ వద్ద ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ ఎంతో మేలును చేకూరుస్తుందని సర్పంచ్ మనిషా తెలిపారు. అయితే గతంలో ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉండేది సెంటర్ గవర్నమెంట్ స్కీమ్ ద్వారా ఎంత మార్పు వచ్చిందా లేదా ఒక్కసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ తెలియపరిచారు. అయితే ఈ స్కీం ఎలా ఉపయో గపడ్డాయో ఒక లైవ్ ద్వారా ప్రజలకు కళ్ళకు కనబడే విధంగా చూపించడం గొప్ప విశేషమని సర్పంచ్ తెలిపారు. ఈ 18 రకాల స్కీములు ఈ గ్రామంలో ఇప్పటివరకు ఎవరికీ ఉపయో గం పడకపోయినా లబ్ధిదారులు వాటి నివేదికను తయారు చేసి సచివాల సిబ్బందికి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ కార్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే.గీత, గ్రామ నాయకుడు షేక్ బాషా, చంటి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు జన్మదిన సందర్భంగా గురువారం ఎర్రగొండపాలెంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు ప్రముఖ సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వచ్చి ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఎర్రగొండపాలెం నియోజకవర్గం లో తెలుగుదేశం అభ్యర్థిగా ఎరిక్షన్ బాబుని గెలిపించాలని కోరుతూ కార్యకర్తలంతా పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల, పెద్దారవీడు, ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. 2024 ఎన్నికల్లో ఏది ఏమైనప్పటికీ ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ పతాకం విజయకేతనంతో ఎమ్మెల్యే స్థానంకైవసం చేసుకునేందుకు కార్యకర్తలతో ఉత్సాహంగా ఉండటం చూస్తే రానున్న ఎన్నికల్లో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్కాపురం గిద్దలూరు ఎస్.ఎన్.పాడు ఒంగోలు మాజీ ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి, బి.ఎన్.విజయ్ కుమార్, దామచర్ల జనార్ధన్, ఐదు మండలాల నాయకులు మేకల వల్ల రాజ్ యాదవ్, దేవినేని చలమయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, మంత్రునాయక్ అల్లు రా రెడ్డి ఆళ్ల నాసర రెడ్డి, అన్ని మండలాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చడానికి హాజరై పార్టీ విజయానికి నూతన ఉత్సాహం కలిగించారు. దీంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కష్టపడి పని చేస్తే గెలుపు అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకు నియోజకవర్గ స్థాయి నుండి మండల గ్రామ స్థాయి నాయకులంతా పార్టీని గెలిపించేం దుకు కార్యాలయ ప్రారంభోత్సవానికి కాదు గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ అభిమానులు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 41 దినాలు దీక్షలు పూర్తయిన అయ్యప్పలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమేపల్లి గ్రామ అయ్యప్పలు 41 రోజు దీక్షలు పూర్తిచేసుకుని శు క్రవారం ఇరుముడులు కట్టుకొని శబరిమలై బయలుదేరారు. గ్రామంలో 45 మంది భక్తులు 41 రోజులు నియమాలతో భక్తి శ్రద్ధలతో నిత్యం అయ్యప్ప శరణు ఘోషతో పూజలు నిర్వహించారు. 41 రోజులు దాటిన తర్వాత అయ్యప్ప దర్శనార్థం శబరిమల యాత్రకు సోమేపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు ఆలయాన్ని చేరుకొని ఇరుముడులు కట్టించుకున్న అయ్యప్పలకోసం వారి బంధువులంతా భక్తిశ్రద్ధలతో శివ శివ హరహర అయ్యప్ప అంటూ సంకీర్తనలతో భజనలుచేశారు అనంతరం గురుస్వామి వారిచే 41 మందికి ఇరుముడులు కట్టించి గ్రామంలోని ఆలయం నుండి బస్సు ఎక్కేంతవరకు గ్రామంలో ఘనంగా మేళ తాళాలతో గ్రామస్థులు గ్రామోత్సవం నిర్వహించారు కొందరైతే ఈతి బాధలు ఉన్న వారు స్వాములు నడిచి వెళ్లేందుకు ముందు రోడ్డుకు అడ్డంగా పడుకొని తమపై స్వాములు నడిచి వెళ్లాలని కోరుకుంటూ రోడ్డుపై పడుకున్నారు నియమాలతో ఉన్న



అయ్యప్పలు రోడ్డుపై పడుకున్న వారిపై నడుచుకుంటూ వెళ్లారు శుక్రవారం సోమే పల్లి గ్రామం వద్ద పండుగ వాతావరణంతో జన సందోహంతో కిక్కిరిసిపోయింది. అయ్యప్ప భక్తులకు బంధువులంతా ఒక్కసారిగా రావడంతో గ్రామమంతా కళకళలాడింది. 41 రోజు దీక్షలో ఉన్న అయ్యప్పలు శబరిమలైలో శబరిగిరీసుని దర్శనం చేసుకుని సంతోషంగా క్షేమంగా ఇంటికి చేరాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో అయ్యప్పలకు కర్పూర హారతులు సమర్పించి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.

# ఎస్సైను అభినందించిన ఎస్పీ వకుల్ జిందాల్

వేటపాలెం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వరద ముంపునకు గురైన పొలాలను పరిశీలించడానికి శుక్రవారం బుద్దాం గ్రామానికి వెలుతుండడంతో బుద్దాం గ్రామం వద్ద పోలీస్ అధికారులు మధ్యాహ్నం 2:30 గం.లకు హైవేపై ట్రాఫిక్‌ను దారి మళ్ళించారు. అదే సమయంలో బాపట్ల జిల్లా నిజాంపట్నంకు చెందిన కోక్కిలిగడ్డ ఏసుబాబు పురిటి నొప్పులు పడుతున్న నిండు గర్భిణీ అయిన అతని భార్య అంజలిని కర్లపాలెం ఆసుపత్రికి ఆటోలో తీసుకు వెళుతూ బుద్దాం గ్రామం ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ కి చేరుకున్నారు. ఆమె పురిటి నొప్పులతో బాధపడుతుండడం అక్కడే విధులు నిర్వహిస్తున్న వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.సురేష్ గమనించి వెంటనే జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్‌కి సమాచారం అందించడంతో వెంటనే ఆమెను హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలని సూచించడంతో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై తన వాహనంలో వారిని ఎక్కించి పోలీస్ సిబ్బంది ద్వారా వారిని సకాలంలో కర్లపాలెంలోని హాస్పటల్ లో చేర్పించారు. కట్టుదిట్టమైన బందోబస్తు విధులలో వున్నప్పటికీ ప్రజలు ఆపదలో ఉన్నారు అంటే వారిని రక్షించడానికి పోలీసులు వేగంగా స్పందిస్తారని ఈ సంఘటనతో రుజువైందని, విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరించే పోలీసు అధికారులు సకాలంలో స్పందించి నిండు గర్భిణీ అయిన తన భార్యను హాస్పటల్‌కు తరలించి వారి మానవత్వం చాటుకోవడం వలన నిండు గర్భిణీ అయిన అంజలి ఆడ శిశువుకు జన్మనిచ్చిందని, సకాలంలో స్పందించి తమ కుటుంబంలో ఆనందాన్ని నింపిన పోలీస్ అధికారులకు, జిల్లా ఎస్పీకి భార్య భర్తలు ఇద్దరు కృతజ్ఞతలు తెలిపారు. నిండు గర్భిణీ స్వయంగా తన వాహనంలోనే హాస్పిటల్‌కు పంపిన వేటపాలెం ఎస్సై జి.సురేష్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అంబేద్కర్ గ్రంధాలయం నందు దత్తక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చప్పిడి రవిశంకర్ అధ్యక్షతన జరిగింది. సెమీ క్రిస్మస్‌కి వాక్యోపదేశకులు బిషప్ పాలేటి ఫిలిబ్రేట్ క్రీస్తు లోక రక్షకుడు అని సర్వ సృష్టిని సృష్టించిన కృప మనందరికీ ఉండాలని వాక్య పరిచర్య చేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన కంది రవిశంకర్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. పాలేటి జెరూస మాట్లాడుతూ క్రీస్తు జననం లోకానికి వెలుగని మాట్లాడారు. పేదలందరికీ దుప్పట్లు, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చావా బత్తిన రాంబాబు, చెల్లి బాలకృష్ణ, వేముల యోహాను, దాసరి శ్రీనివాసరావు, తెలవదు సుబ్బారావు, పాలపర్తి మహేష్, నూగుతో డాడీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో మన ఊరు - మన ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతి రెడ్డి యూనిట్ ఇంచార్జ్ రాజారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు వీరాచారి, పగడాల శ్రీరాముల రెడ్డి, మండల యువ నాయకులు గంగిరెడ్డి రమేష్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డికె పట్టా భూముల పంట గణన చేపట్టాలి

### దళిత రైతుల పట్ల వివక్ష తగదు

### జగన్‌రెడ్డి పదేపదే చెప్పే రైతు ప్రభుత్వం ఇదేనా

### అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతన్నను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలంలోని నక్కబొక్కలపాడు, గుంటుపల్లి, అంబడిపూడి,



కొమ్మినేనివారిపాలెంలో దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులతో మాట్లాడారు, తుఫాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శించిందని అసహనం వ్యక్తం చేశారు, నక్కబొక్కలపాడులో డీకే భూములలో సాగు చేస్తున్న రైతులు తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేయలేమని వ్యవసాయ అధికారులు చెబుతున్నారని, ఇప్పటికే పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం జరిగిందని, తుఫాన్ కారణంగా పంట పూర్తిగా దెబ్బతిందని ఏం చేయాలో దిక్కు తోచనిస్థితిలో ఉన్నామంటూ



ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు ప్రభుత్వం పంపిణీ చేసిన డీకే పట్టా భూములలో సాగు చేస్తున్న దళిత రైతులు జగన్ రెడ్డి ప్రభుత్వానికి రైతులులా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. డికె 150 ఎకరాలలో పంట నష్టపోయిన ప్రతి ఒక్క ఎకరా ఈ-క్రాప్ చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిస్సహాయ స్థితిలో ఆపన హస్తం కోసం ఎదురుచూస్తున్న వారికి అన్ని విధాలుగా అండగా నిలబడడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత అని, జగన్ రెడ్డి ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించిందన్నారు. రైతాంగం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. బల్లికురవ మండలంలో 7650 ఎకరాలలో దాదాపుగా అన్ని పంటలు 90% మేర దెబ్బతిన్నాయని అన్నారు. మిర్చి 1850 ఎకరాలలో, మొక్కజొన్న 3300 ఎకరాలలో, పొగాకు 750 ఎకరాలలో, శనగ 625 ఎకరాలలో, వరి 900 ఎకరాలలో, మినుము 175 ఎకరాలలో, అరటి 50 ఎకరాలలో నష్టం వాటిల్లడంతో ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చే సమయంలో పంటల దెబ్బతినడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికి అండగా ఉండకుండా రైతుకి రాజకీయం, కులం అంటగడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలి

### ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆకాంక్ష

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆకాంక్షించారు. బాపట్ల పర్యటనలో భాగంగా శుక్రవారం కర్లపాలెం మండలానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డిని శాసన సభ్యుడు కరణం బలరాం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ కరణం వెంకటేష్‌బాబు ఆరోగ్య పరిస్థితిని కరణం బలరాంను అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. సీఎం జగన్‌ను కల్సిన వారిలోకరణం బలరాంతో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు ఉన్నారు.



# రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనను అంతమొందించాలి

### మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి





కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం అరాచకాలు ,దోపిడీలు పరాకాష్టకు చేరాయని వచ్చే ఎన్నికల్లో వైసీపిని అంతమొందించాలని మాజీ ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 2 వార్డు శివనగర్ కాలనీలో మన ఊరు మన ఉగ్ర, భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళ వైసీపి పాలనలో ప్రజల సొమ్మును రకరకాలుగా జగన్ దోచుకున్నారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. ఎక్కడ పట్టినా రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి, దీపం పథకం, ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కుళాయి, ట్రిపుల్ ఐటి, వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

౦౦ వైసీపి పాలనలో విద్యుత్, ఆర్టీసి, నిత్యావసరాల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, సిహెచ్ తిరుపాలు, రవి, సత్యం, బాలబాబు, శేఖర్, మనోహర్, చంద్ర, షరీఫ్ , రిజ్వాన్, బాబు, దొరసాని, పార్వతి, తులసి, లక్ష్మి, నారాయణమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ప్రజలు అభివృద్ధి పదంలో నడవాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని కొండెపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి సూచించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని తిరుపతమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. వైసీపీ



ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజల అభివృద్ధిని ఆగాధంలోనికి నెట్టి వేశారన్నారు. ప్రజల సొమ్మును టాక్స్ ల రూపంలో వసూలు చేసి అడ్డదారుల్లో కోట్ల రూపాయలు ప్రభుత్వ పెద్దలు దోచుకున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పూర్తిస్థాయిలో అందించలేనిపరిస్థితి ఉందన్నారు. నిత్యవసర సరుకులను సామాన్యుడికి అందనంత దూరంలోపెంచి బతుకును భారంగా మార్చారన్నారు. గత ప్రభుత్వ కాలంలో నెలకు 1500 రూపాయలతో కుటుంబ పోషణ జరిగేదని 5000 వరకు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. వేలకు వేలు విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తూ బతుకును భారంగా మార్చారన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థిక సంక్షోభంలో పడవేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగం అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శిచీమకుర్తి కృష్ణ చైతన్య, పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, నరాల సుధాకర్, అంబటి శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న కృష్ణ చైతన్య



అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం జరిగిన హెూమం మరియు పూజా కార్యక్రమాలలో శాప్ నెట్ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైలవరం సర్పంచ్ మాగులూరి అనిల్ కుమార్ నూతన గృహప్రవేశం వేడుకలు పట్టణంలోని నాలుగవ వార్డు నందు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ధారా వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులు వెంకటలక్ష్మి అంకమ్మరావులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.





కృష్ణ చైతన్య వెంట వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, ఈదా శ్రీనివాస్ రెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డి, నర్రావుల కొండలు, చౌదరి బాబు, కొండారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాధితులను ఆదుకోవడంలో వివక్ష చూపొద్దు

చీరాల, మేజర్ న్యూస్: తుఫాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆ విధంగా చేయొద్దు అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య హెచ్చరించారు. మండలంలోని వాడరేవు గ్రామంలో శుక్రవారం నాయకులతో కలిసి తుఫాన్ కారణంగా నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను, రైతులను ఎంఎం కొండయ్య కలుసుకుని వారికి న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ వాడరేవు ప్రాంతంలో సుమారు 1000 కుటుంబాలు ఉన్నాయని, వాటిలో 40 కుటుంబాల వారికి మాత్రమే నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని మండి పడ్డారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన వారందరికీ నష్ట పరిహారం చెల్లించేంత వరకు నిరసన కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్య క్రమంలో



గజవల్లి శ్రీనివాసరావు, లావేటి శ్రీనివాస తేజ, అనపర్తి రత్నబాబు, మంగపతి పులిపాటి శేఖర్, బంధు గురవయ్య, చిన్న కనకరాజు, రాజేశ్వరి, నర్రా తిరుపతయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# రైతుల కష్టాలు పట్టని సీఎం జగన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

పంట నష్టం వాటిలిందన్నారు. ఇంతవరకు ఏ ఒక్క అధికారి పంట నష్టాన్ని పరిశీలించక పోవడం దారుణం అన్నారు. ముఖ్యంగా గత నాలుగేళ్లుగా కాలువలు తీయించకపోవడం కారణంగా వర్షం తగ్గి నాలుగు రోజులైనా పంట పొలాల్లో మురుగు అలానే ఉండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ ద్వారా సకాలంలో సాగునీరు అందిస్తే రైతులకు 10 రోజులు ముందుగానే పంటలు చేతికొచ్చేయని, అవగాహన లేని, మూర్ఖత్వ ముఖ్యమంత్రి సాగు నీరు అందించే విషయంలో ఆలస్యం చేయడం వల్ల రైతులు తుపాను నష్టానికి గురికావాల్సి వచ్చిందని విమర్శించారు. పంటలు బాగా పండాయి కానీ నీటిపాలై రైతులను ఆవేదన మిగిల్చిందన్నారు. ఆలుగడ్డకు, ఉల్లిగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. రైతులకు ఎంత పెద్ద నష్టం జరిగిందని, రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తుఫాను గురించి గడచిన పది రోజుల నుంచి హెచ్చరికలు వస్తున్నా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆక్రోశం వ్యక్తం చేశారు. గతంలో హుదూద్ తుఫాన్ వచ్చిన సమయంలో ముందే విశాఖ వెళ్లి దగ్గరుండి తుఫాన్ నష్టాన్ని అరికట్టానని గుర్తు చేశారు. తుఫాను కారణంగా అపార నష్టం వాటిల్లినా, నేటి వరకు కేంద్ర ప్రభుత్వ ప్రతి నిధులను గాని, ప్రధానమంత్రిని గాని, ముఖ్యమంత్రి ఆహ్వానించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బాధ్యతలేని ముఖ్యమంత్రి, బాధ్యత లేని ప్రభుత్వం ఉండటం వల్లే ఇంత నష్టం జరిగిందని ధ్వజమెత్తారు. స్థానిక మంత్రులు సాధికార యాత్రలో తిరుగుతూ నియోజకవర్గ ప్రజలను, రైతాంగాన్ని వదిలేసారని విమర్శించారు. నేను వస్తున్నానని తెలుసుకొని ఈరోజు ముఖ్యమంత్రి తుఫాను బాధితుల పరామర్శకు వచ్చారని విమర్శించారు. రైతులకు







ధాన్యాన్ని పట్టేందుకు చినిగిన గోతాలను అందించారన్నారు. తుఫాన్ బాధిత రైతాంగానికి నష్టపరిహారం అందించే విషయంలో శ్రద్ధ చూపకుండా జగన్మోహన్‌రెడ్డి ఎవరి మాట నమ్మొద్దు, కొన్ని పత్రికలు, ఛానళ్ళు చూడవద్దని బాధ్యతారహిత మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇటువంటి బాధ్యత లేని ప్రభుత్వం పట్ల రైతులు తిరగబడాలని ప్రభుత్వం ఆదుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

### గాడితప్పిన ప్రభుత్వాన్ని తిరిగి గాడిలో పెడతా..

రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని కేవలం కక్ష సాధింపులు ,అరాచకాలు పెట్రేగిపోతున్నాయని చంద్రబాబు నాయుడు విమర్శించారు. గాడి తప్పిన పరిపాలన తిరిగి గాడిలో పెట్టేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని, ప్రజావేదిక కూల్చిన నాటి నుంచి రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్ళిందన్నారు. అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడుకు దారి పొడవునా మహిళలు పూల వర్షం కురిపించారు. పర్యటనలో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, తాడికొండ మాజీ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, దానబోయిన శ్రీనివాస్ యాదవ్, వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు, అనురాధ, నియోజకవర్గ సమన్వయకర్త ఉసా రాజేష్, జొన్నలగడ్డ విజయబాబు, డాక్టర్ కనకాల మధు సూదన్ ప్రసాద్, గొట్టిపాటి భాను గంగాధర్, కొత్తపల్లి రవీంద్రబాబు, లంకోజి మల్లేశ్వర రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై పోలీసుల జులం సరికాదు

**– వైపాలెం ఎస్ఐ, సిఐలను సస్పెండ్ చేయాలి**

**– దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై, సిఐల చేతిలో అవమానించబడి ఆత్మహత్య ప్రయత్నం చేసిన మాదిగ యువకుడు వేసుపోగు మోజెస్ ఘటనలో యర్రగొండపాలెం ఎస్ఐ రాజేష్, సిఐ మారుతీ కృష్ణలను వెంటనే సస్పెండ్ చెయ్యాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. యర్రగొండపాలెంలో జీవించే వేసుపోగు మోజెస్‌పై ఎటువంటి క్రిమినల్ కేసులు లేకున్నా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ పేరుతో ఖాకి కోటింగ్ ఇచ్చారన్నారు. మోజెస్ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తండ్రి సమాజంలో గౌరవంగా జీవించే పాస్టర్‌ను కూడా అవమానించి దుర్భశాలదరన్నారు. ఎ తప్పు చెయ్యని తననే కాకుండా తన వల్లన తన తండ్రిని కూడా ఎస్సై, సిఐలు దూశించి అవమానిచ్చారనే బాధతో మోజెస్ పోలీస్ స్టేషన్ ఎదుటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయతించడం ఖాకి కౌర్యానికి నిదర్శనం అన్నారు. దళితుని ఆత్మహత్య ఘటన పై ఎస్సీ ఎస్టీ డిఎస్పీ చే విచారణ జరిపించాలని నీలం నాగేంద్ర రావు ఒక ప్రకటనలో డీమాండ్ చేయారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణును కలిసిన వినుకొండ రాజారావు బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణును శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు కలిశారు. ఆర్డబ్ల్యూఎస్‌లో సిపిడబ్ల్యూఎస్ స్కీం వర్కర్లు జనవరి 6వ తేదిన తలపెట్టిన రాష్ట్రస్థాయి సమావేశం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న సమావేశానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాయుడు శ్రీనివాస్, ప్రసాద్ బాబు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకురాలు కే. పద్మ, కృష్ణాజిల్లా అధ్యక్షులు కోట రవి, చిన్న, వెన్నెల, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ మేడిపల్లి ఝాన్సీ రాణి తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగోలు నగరానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 11 గంటలకు స్థానిక రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. అప్పటి నుండి స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటూ కార్యకర్తలకు మాగుంట సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.







# వన భోజన మహోత్సవంలో దామచర్ల దంపతులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం ఒంగోలు నగరంలోని కొత్తపట్నం వద్ద నల్లూరి గార్డెన్స్ నందు దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గ మహిళలందరికీ కార్తీక మాస వన సమారాధన (వన భోజనాలు) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్

### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

పాల్గొని మాట్లాడారు. కొద్ది చేపు ముచ్చటించు కొని అందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టి. అరుణ, పొడపాటి తేజస్విని, నిడమానూరు పావని, పువ్వాడ ఉషారాణి, గోరంట్ల అనురాధ, కే. కుసుమ కుమారి, నాలం నరసమ్మ, ఆర్ల వెంకట రత్నం, పి.సునీతా, బోట్లపల్లి మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌లను పరిశీలించిన ఆర్‌డిఓ శ్రీలత



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని భాగ్యనగర్ నందు గల ఈవీఎం గోడౌన్‌ను శుక్రవారం పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఆర్‌డిఓ రామిశెట్టి శ్రీలత పరిశీలించడం జరిగింది. నూతనంగా జిల్లాకు వచ్చి ఫాస్ట్ లెవల్ చెకింగ్ అయిపోయిన ఈవీఎంలను కొన్నిటికి తీసి వాటి పరిస్థితిని పరిశీలించడం జరిగింది. గోడౌన్ లోపల, బయట ఉన్న పరిస్థితి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, మార్కాపురం ఎన్నికల అధికారి, మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ రసూల్, టీడీపీ కాలీషా బేగ్, సిపిఎం రఘురామ్, జిల్లా ఎలక్షన్ సెల్ ఉపేంద్ర, రంగారావు, నవీన్ పాల్గొన్నారు.

## మోదీ, జగన్ ప్రభుత్వాలు విధానాలను ప్రతిఘటించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రకాశం జిల్లా 16వ మహాసభ శుక్రవారం నాడు ఒంగోలులో స్థానిక సివియన్ రీడింగ్ రూమ్ (కా.జార్జి -జంపాల నగర్)లో జరిగింది. ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన గనిరాజు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యారంగాన్ని మనువాద భావాజలంతో నింపడానికే నూతన జాతీయ విద్యావిధానం -2020 తెచ్చిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని అన్నారు. నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోతుందని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ హర్ష ప్రీతమ్ కుమార్ మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో విద్యార్థి, యువజనులు క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ మహాసభలో పిడియస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్, పివైఎల్ రాష్ట్ర నాయకులు నాగరాజు తదితరులు మాట్లాడారు. ఈ మహాసభకు పిడియస్‌యు జిల్లా అధ్యక్షులు జె.వెంకటేష్ అధ్యక్షత వహించారు. ముందుగా పిడియస్‌యు విద్యార్థి ఉద్యమంలో అమరులైన వారికి నివాళులు అర్పించడం జరిగింది. మహాసభలో జిల్లా కార్యదర్శి నివేదికను సిసింద్రీ బాబు ప్రవేశ పెట్టగా ఆమోదించడం జరిగింది. పిడియస్‌యు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులుగా జె.వెంకటేష్, జిల్లా కార్యదర్శి సిసింద్రీబాబుతో పాటు 13మందితో జిల్లా నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 120 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు కోటి, చిన్ను, కిషోర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను తిప్పుకోవద్దు

- ప్రతీ అర్జీకు శాశ్వత పరిష్కారం చూపండి
- ప్రత్యేక 'స్పందన'లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం
- కొత్తపట్నం నుండి బీచ్ వరకు రోడ్డు నిర్మాణానికి చర్యలు: బాలినేని



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ :స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. కొత్తపట్నం ఎం.పి.డి.ఓ. కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ప్రత్యేక స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి, ఎం.పి.పి. లంకపోతు అంజిరెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 206 అర్జీలు వచ్చాయన్నారు. స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలను సకాలం లో సహేతుకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని పక్షంలో అందుకుగల కారణాలను అర్జీదారులకు వివరించాలని చెప్పారు. ఒకే సమస్యపై తరచూ అర్జీదారును కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోరాదని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాల యాల ద్వారా పరిపాలనను వికేంద్రీక ´రించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలు కూడా స్థానికంగానే పరిష్కారం కావాలన్న లక్ష్యంతో మండల స్థాయిలో ప్రత్యేక స్పందన కార్యక్రమాల నిర్వహణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇందులో భాగంగానే జిల్లా స్థాయి అధికార యంత్రాంగం మొత్తం మండల కేంద్రాలకు వస్తున్నట్లు చెప్పారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిం చాలని అధికారులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలేమైనా ఉంటే తనకు తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఎం.పి.డి.ఓ. సుజాత, తహశీల్దార్ రమణారావు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నా రు.

**అధికారులతో బాలినేని ప్రత్యేక సమీక్ష...**

స్పందన కార్యక్రమం అనంతరం వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో ఎం.ఎల్.ఏ బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. స్థానిక సమస్యలు, పరిష్కారమవుతున్న తీరుతోపాటు మిచౌంగ్ తుఫాను వలన మండలంలో పంటలకు జరిగిన నష్టంపైనా అధికా రులతో ఆయన చర్చించారు. అధికా రుల దృష్టికి వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్ర మంలో ఆర్డీవో విశ్వేశ్వరరావు ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి జిల్లా అడ్వైస్ రి బోర్డు ఛైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా అధి.కారులు మండల అధికారులు, ఎంపీ టీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, ఎంపీడీవో పి సుజాత ,తాసిల్దార్ బి వి రమణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి: సీపీఐ నాయకులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మీచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన పంటకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందించాలని ప్రకాశం జిల్లా రైతు సంఘం కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 2500 ఏకరాల పంట నష్టం జరిగినదని వివరించారు. నియోజక వర్గంలో సుమారు 12000 ఏకరలు మిర్చి పంట వేయటం జరిగిందని అందులో ఏకరాకు 3 క్వింటాళ్ల మిర్చి నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపినట్లు అయన అన్నారు. అయితే తాము అన్ని గ్రామాలు పరిశీలించగా మిర్చి యకరాకు 5



క్వింటాలు నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. ప్రభుత్వం నష్టోయిన మిర్చి పంటకు 50 వేల రూపాయలు, బత్తాయి, నిమ్మ వంటి పంటలకు 70 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం కాకుండా 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఖాసీం, యాన్నేస్పి కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని తమ జీవన విధానాన్ని మెరుగుపరు చుకోవాలని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం రేపల్లె మండలం పిరటలంక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలలో జన్మించి ప్రపంచం మెచ్చే వ్యక్తిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తెచ్చు కున్నారని నిరంతరం చదువుతో ఏదైనా సాధిం చవచ్చు అని నిరూపించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఏ విధంగా జీవించాలి అని రాజ్యాంగంలో పొందుపరిచి స్వేచ్ఛను అందించారని ఆయన తెలిపారు. అంబేద్కర్ అందరికీ కావలసిన వ్యక్తని ఆయన అడుగుజాడల్లో నడుచుకుం టూ ముందుకు సాగుదాం అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండలం తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, మండల తెలుగు యువత నాయకులు కమతం శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రైల్ రన్ నిర్వహించి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి బాపట్ల జిల్లా పర్యటన నేపథ్యంలో సమర్ధవంతమైన భద్రత ఏర్పా ట్లు చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.బందోబస్తు నిర్వ హించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్త తో వ్యవహరించాలి అని జిల్లా ఎస్పీ సూచిం చారు.శుక్రవారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిం చుటకు రోడ్డు మార్గాన బాపట్ల నుండి కర్లపాలెం మం డలం బుదాం గ్రామం వరకు వెళ్లనున్న నేపథ్యంలో పూర్తిస్థాయి భద్రత ఏర్పాట్లను ఎస్పీ కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించి పరిశీలించారు. హెలిప్యాడ్ నుండి బుదాం గ్రామం వరకు రోడ్డు మార్గంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చే సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహిం చాలన్నారు. ట్రాఫిక్ బందోబస్తులో ఉండే అధికారులు ట్రాఫిక్ నియంత్రణ,మళ్లింపు సవ్య ంగా జరిగేలా చూడాలన్నారు. రోప్, స్ట్రైకింగ్ పార్టీలు ప్రతిక్షణం అప్ర మత్తంగా వుండాలని సూచించారు. పం ట నష్టపోయిన రైతులను పరామర్శించే ప్రదేశాల లో, ముంపునకు గురైన పొలాలను పరిశీలించే ప్రదేశాలలో రోప్ పార్టీలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను సూచించారు. పోలీస్ అదికారులు, సిబ్బంది అప్రమ త్తతో విధులు నిర్వహించి ఏటువంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలన్నారు.



# అయోధ్య రామాలయ నిర్మాణం భారతీయులకు గర్వకారణం



భట్టిప్రోలు మేజర్ న్యూస్ : అయోధ్యలో జనవరి 22న జరుగనున్నా శ్రీ రామ మందిర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీరామ మందిర నిర్మాణ తీర్థ ట్రస్ట్ ద్వారా వచ్చిన అక్షింతలతో భట్టిప్రోలు ప్రధాన వీధులలో శుక్రవారం శోభా యాత్ర నిర్వహించారు.అద్దేపల్లి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో గోపూజ నిర్వహించి అక్షింతలకు అర్చకులు దివి శేషుబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా రేపల్లె,వేమూరు ఖండ ప్రముఖ్ వరికూటి శివగోపి మాట్లాడుతూ అయో ధ్య రామాలయ నిర్మాణం కులమత బేధాలు లేకుండా భారతీయులందరికీ గర్వకారణమన్నారు.మత సామరస్యం కలిగిన మన భారతదేశంలో అయోధ్య రామునికి మందిరం నిర్మించటం భారతీయుల అందరి కల అని అన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అక్షింతలు ఎం తో పవిత్రంగా భావించి శోభాయాత్ర నిర్వహించామన్నారు.భట్టిప్రోలు సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ ములో సంయోగం చేసిన అక్షింతలు మండలంలోని అన్ని గ్రామాలకు పంప´ నున్నట్లు ఆయన తెలిపారు.ఆ గ్రామా లలోని దేవాలయాల నుండి సంయోగం చేసి ప్రతి ఇంటికి చేరుస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో రావూరి సత్యనారా య ణ మూర్తి,చీదెళ్ళ రాజేష్, నాగరాజు, జంజనం హేమ శంకరరావు,చెన్న వెంకట ఉమామహేశ్వర రావు, వేల్పూరి చిన్నారి,వేల్పూరి శ్రీనివా సరావు, తేలప్రోలు శ్రీనివాసు,వీర్ల శ్రీని వాస్,నాగ రమేష్, చిదంబరరావు బొ లిశెట్టి శ్రీనివాసరావు, కుందేటి రమేష్ పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్రలో బీజేపీ నేతలు



కంభం, మేజర్‌న్యూస్: వికసిత భారత్ సంకల్ప యాత్ర కంభం మండలం నర్సిరెడ్డి పల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ కార్య దర్శి రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు తెలుసుకొని వినియోగించుకోవాలని తెలియ చేయడం జరిగింది. అంతే కాకుండా కేంద్రం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ కౌసల్య యోజన పథకం ప్రారంభించారని ఈ పథకంలో 18 రకాల చేతి వృత్తులు చేసే వారు అర్హులు అని వారు స్థానిక మీసేవ ద్వారా అప్లయ్ చేసుకున్న వారికి 15 రోజులు ఉంటుందని, రోజుకు 500 ఇస్తారని ట్రైనింగ్ తరువాత పరికరాలు కొనుగోలుకు రూ.15వేలు ఇస్తారని తరువాత లక్ష రూపాయలు ఇస్తారన్నారు. అర్హులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నానని తెలియచేశారు.

## శరణు ఘోషతో మారుమ్రోగిన శంకరాపురం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురంలో అయ్యప్ప మాల దారణ చేసిన స్వాములు ఇరుముడి కట్టించు కున్నారు. మండలి దీక్షలు పూర్తి చేసుకొని శుక్రవారం ఇరు ముడులు కట్టించు కున్నారు. 23మంది మాలధారణ చేసిన భక్తులు ఇరుముడి కట్టించుకున్నారు. మేళ తాళ నడుమ మాలధారణ చేసిన స్వాములు ఊరే గింపుగా స్థానిక రామాలయంలో హనుమంతరావు, మేడికొండ శంకర్, చిన్న, పోగుల గిరిదర్ శర్మ, తమ్మినేని రమేష్ మాలదారులకు ఇరుముడి కట్టారు. అనంతరం గ్రామ పురావిధులలో ఊరిగింపుగా అయ్యప్ప నామస్మరణ చేసుకుంటూ శబరి మాల బయలు దేరివెళ్లారు. ఇరుముడి సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.

## పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



కంభం, మేజర్‌న్యూస్: అర్ధవీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు పంచాయతీ కార్య దర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో మస్తాన్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ మండల పరిషత్ అధ్యక్షులు మేడూరి వెంకట్రావు, మండల జడ్పిటిసి సభ్యురాలు చెన్ను విజయ, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ జిలాని మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా గ్రామపంచాయతీలకు సంబంధించి రాబడి, పరిపాలన విధానం గురించి కూలంకుషంగా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం అన్ని సచివాలయాలకు జగనన్న ఆడుదాం ఆంధ్రా కిట్లను పంపిణీ చేయడం, అన్ని గ్రామ పంచాయతీలకు పారిశుద్ధ్య కార్యక్రమానికి సంబంధించి డస్ట్ బిన్‌లు పంపిణీ చేశారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని అసెంబ్లీ కన్వీనర్ కృష్ణారావు ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం ప్రజాదనాన్ని ఆడుకుందాం ఆంధ్ర అంటూ, రైతులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రస్తుతం మంత్రి మాజీ జబర్దస్త్ రోజా, ఎన్నాళ్ళ గుర్తొచ్చావే వాన అంటూ చిందులు వేస్తూ, తనకిచ్చిన మంత్రి పదవిని అభాష్పాలు చేస్తూ, రైతుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సబబు కాదని భారతీయ జనతా పార్టీ తెలియజేసింది. మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలియజేసి, వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ, అసెంబ్లీ కో కన్వీనర్ దేవి శెట్టి శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి



సుబ్బారావు, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు, మద్దెల లక్ష్మి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియ, బి.నాగేశ్వరావు, కరీం బాషా, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాను వలన రైతుల పండించిన పంట దెబ్బతిని రైతన్నలు కోలుకోలేని పరిస్థితి నెలకొన్నది. అందులో భాగంగా తాళ్లురు మండలంలో నమోదైన వర్షపాతానికి ఈదురుగాలులకి రైతన్నల పంట పొలాలు అతలాకుతలమైనవి. ఆరుగాలం శ్రమించి కష్టపడి నోటికాడికి వచ్చిన పంట మట్టి పాలు, నీటిపాలు అయినవి. కొత్త పాలెం గ్రామంలో రైతు మారాం వెంకా రెడ్డి 9ఎకరాలు మొక్క జొన్న పూర్తిగా నెల మట్టానికి వరిగిపోయింది ఆ రైతు.



బరువెక్కిన గుండెతో బాధలు దిగమింగుకొని పంట నష్టం జరిగిన విధానాన్ని చూసి తట్టుకోలేకపోతున్నాడు. పంట ఏపుగా పెరగటానికి ప్రతిరోజు పసిపిల్ల లాగా చూసుకుంటూ తన వద్ద పంటల పెట్టుబడికి కావాల్సిన పెట్టుబడి లేకపోయినప్పటికీ పుట్టిన కాడల్లా అప్పు తీసుకొచ్చి పంట పొలాల్లో పెట్టుబడి పెట్టి చివరికి ఒక్కరోజు అకాల వర్షానికి కర్షకుని తలరాతే మారిపోయింది. . ఎవరికి చెప్పలేక కుమిలి కుమిలి తనలో తను బాధపడాల్సిన పరిస్థితి, . ప్రభుత్వం వెంటన నష్ట పరిహారం చెల్లించాలని మండల రైతులు కోరుతున్నారు.

## ఆటో యూనియన్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి మృతి

దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పుచ్చలమెట్టకు చెందిన ఆటోనగర్ యూనియన్ నాయకుడు, టైర్లు కొట్టు వ్యాపారవేత్త, పాపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (55) సంవత్సరాలు శుక్రవారం తెల్లవారుజామున మూడు నాలుగు గంటల మధ్యలో తమ స్వగృహములోగుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు తల్లి, భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకటేశ్వరరెడ్డి మృతి వార్త విన్న వెంటనే ఆటో నగ ర్ వర్కర్స యూనియన్ నాయకులు, కార్మికులు హుటా హుటాహుటీన వచ్చి వెంకటేశ్వర



రెడ్డి పార్థీవ దేహానిక ిపూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ దర్శి అద్దంకి రోడ్డులో ఉన్న ఆటోనగర్ లోచిరు ఉద్యోగులుగా మోటార్ ఫీల్డ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి తన శక్తివంచన లేకుండా సహాయ సహకారాలు అందించినవ్యక్తి వెంకటేశ్వరరెడ్డి మృతి చెందడం ఆటో వర్కర్స యూనియన్‌కు తీరని లోటని అన్నారు. 35 సంవత్సరముల నుండి ఆటోనగర్ కార్మికుల కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి వెంకటేశ్వర్ రెడ్డి అని వారు కొనియాడారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబంకు సానుభూతిని వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో గున్నం సుబ్బారెడ్డి,వెన్నపూస నరసారెడ్డి, నల్ల అప్పారావు, పట్టాభి, కనపర్తి శ్రీనివాసాచారి,పి. దత్తు కుమార్,షేక్ ఖాజావలి, పానేం వెంకటేశ్వర్లు, పొదిలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభను జయప్రదం చేయండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రకాశం జిల్లా 45వ మహాసభలు ఈనెల 12, 13 తేదీల్లో ఒంగోలు నగరంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, జిల్లా అధ్యక్షులు విజయ్, నాయకులు లోకేష్, శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా 45వ మహాసభ నిర్వహిస్తుంది. గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనుటకు, ప్రకాశం జిల్లా విద్యారంగ అభివృద్ధికి అవసరమైన తీర్మానాలను నిర్ణయించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయి. ఈ మహాసభలకు జిల్లాలోని ముఖ్యమైన విద్యార్థి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## 22న మండలంలో కలెక్టర్ స్పందన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేదీన ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని మండల కేంద్రమైన వెలిగండ్లలోని మండల పరిషత్ కార్యాలయా ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ జరిగే స్పందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ దినేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని ప్రజలు స్పందన కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# రిలయన్స్ మార్ట్ నిర్మాణ పనులను అడ్డగించిన ప్రజా సంఘాలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రిలయన్స్ మార్ట్ ఏర్పాటుకు శుక్రవారం పనులు ప్రారంభించగా ప్రజా సంఘాలు అడ్డుకున్నాయి. ప్రజా సంఘాల తరఫున మన్నం త్రిమూర్తులు మార్ట్ పనులు చేపడుతున్న వారిని వివరాలు అడిగారు. ప్లాన్ వివరాలకు సంబంధించి అడుగగా ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు వారు పొందలేదు. ఈ విషయమై ఆర్టీసీ డిఎం రామ్మోహనరావు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు కు ప్రజా సంఘాలు సమాచారం ఇవ్వగా వారు అక్కడకు చేరుకొని పరిశీలించారు. అధికారులు అక్కడికి చేరుకునే సమయానికి ప్రజా సంఘాలతో పాటు మరికొందరు స్థానికులు అక్కడికి చేరుకున్నారు. స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ దీనికి సంబంధించి ఎటువంటి అప్రూవల్ తాము ఇవ్వలేదని ఇది పూర్తిగా ఒంగోలు ఉడా పరిధిలోకి వెళుతుందన్నారు. నామ్ రహదారి నుండి వెళ్లే ఆ దారిలో నిత్యం ఎంతోమంది విద్యార్థులు, బ్యాంకు ఖాతాదారులు, వైద్యశాలలకు వెళ్లే వారు ప్రయాణిస్తుంటారని వారందరి రాకపోకలకు ఇప్పటికే అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయని స్థానికులు



కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ దారిలో మరల మార్ట్ నిర్మాణం జరిగితే ఈ దారి వెంబడి వెళ్లే వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. పార్కింగ్ ప్లేస్ వదులుకొని మార్ట్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అంజిరెడ్డి, కావూరి రఘు చంద్ తంగిరాల వెంకటేశ్వర్లు సోమేపల్లి రాము మలాది అంజి రత్తయ్య గోరంట్ల శ్రీను సుబ్బయ్య తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో నేడు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏఈ జిలాని తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఆక్రమణలో ప్రభుత్వ పాఠశాల భూములు

## ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి





తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపిపియస్ (ఏఏ) వెలుగువారి పాలెం పాఠశాల ఆవరణంను కొంత మంది గ్రామస్తులు ఆక్రమించుకున్న విషయంను పాఠశాల సిబ్బంది, తల్లితండ్రుల కమిటీ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్‌కి స్పందనలో అర్జీ సమర్పించగా కలెక్టర్ స్పందించి డిఈఓ ద్వారా పాఠశాలలో ఆక్రమణలను తొలగించమని మండల తహసీల్దార్, మండల ఏంఈఓను ఆదేశించియున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్, ఎంఈఓ పాఠశాలను సందర్శించి ఆక్రమణదారులను పిలిపించి ఆక్రమణలు తొలగించమని హెచ్చరించడం జరిగింది. అయితే సదరు సంఘటనలు జరిగి సుమారు 3 నెలలు కావస్తున్నప్పటికి ఆవరణలో చిన్నపాటి ఆక్రమణలు కూడా తొలగించలేదు. ఉన్నత అధికారులు చెప్పిన ఆక్రమణ దారులకు పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారుని పాఠశాల ఇబ్బంది తెలిపారు. వెలుగువారిపాలెం పాఠశాలలోని ఆక్రమణలను తొలగించుటకు తగు చర్యలు గైకొనవలసిందిగా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ తరపున కోరుతున్నారు.

# మన్నం రమణయ్యను అభినందించిన చంద్రబాబు



పామూరు, మేజర్‌న్యూస్: మన టిడిపి సోషల్ మీడియా యాప్ ను సమర్ధవంతంగా ఉపయోగిస్తూ ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను, టిడిపి యాప్ ద్వారా చేరవేస్తున్న తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య కు టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ అభినందన లేఖను పంపారు. టిడిపికి సంబంధించిన సమాచారాన్ని అధికార పార్టీ అన్యాయాలను ప్రజలకు తెలియపరుస్తూ పదివేల పాయింట్లు సాధించడం అభినందనీయమని సన్నిహితులు బంధుమిత్రులకు కూడా సోషల్ మీడియాలో మన టిడిపికి సపోర్ట్ చేసేలా ప్రోత్సహించాలని కోరుతూ అభినందన లెటర్ ను తనకు పంపించారన్నారు. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీ సాధించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

## ఎలుగుబంటి దాడిలో గాయపడిన వ్యక్తికి

# మెరుగైన వైద్యం

### - మంత్రి సురేష్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎలుగుబంటి దాడిలో గాయపడిన చెవుల వెంకటేశంకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదేశించారు. ఇష్టకామేశ్వరి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచర్ వెంకటేశంపై ఎలుగు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. మెరుగైన వైద్యం కోసం అతనిని అటవీశాఖ అధికారులు హైదరాబాద్ తరలించారు. అపోలో వైద్యాశాలలో శుక్రవారం శస్త్ర చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సురేష్ అక్కడ ఉన్న బీట్ ఆఫీసర్ మదన్‌తో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని, ఇతర ఏదైనా సహాయం అందించాలన్నా ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అన్ని విధాలా సహాయపడతామని మంత్రి సురేష్ చెప్పారు.

# పేదల ఆకలి బాధలు తీరుస్తున్న లాల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## 1136 రోజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసిల్దార్,ఎస్ఐ

## ముఖ్య అతిధులుగా హాజరైన తహసిల్దార్,ఎస్ఐలను సన్మానించిన లాల్ పౌండేషన్





పొదిలి,మేజర్‌న్యూస్:పలు సేవా కార్యక్రమాలలో దూసుకపోతూ,నిత్యం పేదల ఆకలి బాధలు తీరుస్తున్న లాల్ పౌండేషన్ సేవలు అభినందనీయమని తహసిల్దార్ సిహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి,ఎస్ఐ వెంకట సైదులు అన్నారు.లాల్‌పౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అన్నదాన కార్యక్రమం 1136 రోజులు పూర్తి అయిన సంధర్భంగా శుక్రవారం స్థానిక చిన్నమసీదు వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.పేదలకు హారపొట్లాలతో పాటు స్వీట్లు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదన్నారు.ప్రతి ఒక్కరు లాల్ పౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకొని పేదలకు సేవ చేయాలన్నారు.1136 రోజులుగా నిత్యం పేదలకు అన్నదానం చేస్తున్న లాల్‌ఫౌండేషన్ ఛైర్మన్ ఎంఏ ఆకీబ్ అహ్మద్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో పేదలకు మరెన్నో సేవాకార్యక్రమాలు చేసేలా భగవంతుడు లాల్‌ఫౌండేషన్‌కు శక్తినివ్వాలని వారు ప్రార్ధించారు.తొలుత అన్నదాన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన తహసిల్దార్ సిహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి,ఎస్ఐ వెంకట సైదులను లాల్‌ఫౌండేషన్ ఛైర్మన్ ఆకీబ్ అహ్మద్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కేవి రమణారెడ్డి,జి శ్రీనివాసులు,ఆవులూరి యలమంద,యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,షేక్ జిలానీబాష,పంచాయతీ జిలానీ,షేక్ ఖాశిం,షేక్ ఖాదర్‌బాష,లాల్‌ఫౌండేషన్ మేనేజర్ షేక్ షర్మిల ,ఇన్‌చార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంధ మహోత్సవం

## గంధ మహోత్సవంలో పువ్వాడి వెంకటేశ్వర్లు





పామూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని సిఎస్ పురం రోడ్డులో వెలసి ఉన్న శ్రీ మహబూబ్ సుభాని స్వామి గంధ మహోత్సవ కార్యక్రమాన్ని ముస్లిం పెద్దలు వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి జరిగిన గంధ మహోత్సవ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి, జనసేన నాయకులు గుత్తి మహేష్, దేవరపు మాల్యాద్రి, కావేరి రసూల్, హజరత్, పత్తు మస్తాన్, ఖాజా రఫీ, షేక్ ఖాజా రంతుల్లా, వై.కరీముల్లా, పులి నాయబా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆనంద ఆశ్రమంలో మహారుద్రాభిషేకం

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగురోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో వెలసిన శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి వార్లకి శనివారం సాయంత్రం ఆరు గంటలకు శివమాల దీక్షాపరులఆధ్వర్యంలో మహారుద్రాభిషేకం గణపతిపూజ శివపూజ కుంకుమాపూజలు, భజన కార్యక్రమంలు ఘనంగా నిర్వహించనునట్లు ఆశ్రమ నిర్వాహకులు భైరవనందాస్వామి తెలిపారు.

# జయహో జగనన్న

## ఛలో తిరుమల పాదయాత్ర

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ రావాలని కోరుతూ విజయ నగరం జిల్లాకు చెందిన శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ఉలవపాడకు



చేరుకుంది. రఘురాజు గత నెల 8వ తేదీ విజయనగరం జిల్లాలోని బొడ్డవల గ్రామం నుంచి ఈ పాదయాత్ర ప్రారంభించారు. జయహో జగనన్న-ఛలో తిరుమల పేరుతో చేపట్టిన ఈ పాదయాత్ర 43 రోజులపాటు జరుగుతుంది. సుమారు 820 కి.మీ దూరం నడిచి తిరుమ లకు చేరుతుంది. ఉదయం 8 గంటలకు ఉలవ పాడుకు చేరుకున్న రఘురాజు పాదయాత్ర శాసన మండలి సభ్యులు తుమాటి.మాధవరావు వైఎస్ ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు. జాలిరెడ్డి స్వాగతం పలికారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ప్రక్కన వేంచేసియున్న శ్రీ షిరిడిబాబా ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల సింగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ క్యాంటీన్ వ్యర్థాలతో దుర్వాసన

## ఆర్టీసీ డిఎం కు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్




అద్దంకి, మేజర్ న్యూస్: ఆర్టీసీ ఆవరణలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ నుంచి వచ్చే వ్యర్థాలు, మురుగు నీటితో దుర్వాసన వెదజల్లుతుందని నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ అన్నారు. గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ డిఎం రామ్మోహన్ రావు కు వినతిపత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. నామ్ రహదారి నుండి ఎస్బిఐ బ్యాంకు మీదుగా నిత్యం ఎంతోమంది పాఠశాల, కళాశాల విద్యార్థులు, వైద్యశాలలకు పోయేవారు నిత్యం పర్యటిస్తుంటారన్నారు. ఆ రహదారికి ఆనుకొని ఉన్న క్యాంటీన్ నుండి వ్యర్థాలను రోడ్డు మార్గంలో వేయడం మురుగు నీటి పారుదల సక్రమంగా లేక రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వెదజల్లుతుందని అటువైపుగా వెళ్లే వారికి ఇబ్బందికరంగా ఉందన్నారు. సమస్య పరిష్కారానికి తమ చర్యలు తీసుకోవాలని డిఎం ను కోరారు. క్యాంటీన్ నిర్వహకులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డిఎం రామ్మోహన్ రావు తెలిపారు.

# రోటరీ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరాయకొండ ఆధ్వర్యంలో రోటరీ పూర్వపు అధ్యక్షులు గోరంట్ల లక్ష్మీనారాయణ సౌజన్యంతో మూడు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. అద్దంకి మండల వ్యవసాయ శాఖ



కార్యాలయం దగ్గర ఒకటి రాంనగర్ గ్యాస్ గోడౌన్ దగ్గర ఒకటి న్యూ ఎస్బిఐ కాలనీ సమీపంలో మరొకటి ఏర్పాటు చేసినట్లు రోటరీ అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య కోశాధికారి కొల్లా భువనేశ్వరి పూర్వపు అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసరావు మహమ్మద్ రఫీ అంజాద్ భాష నర్రా శ్రీ లక్ష్మి జ్యోతి చంద్రమౌళి బాచిన పూర్ణచంద్రరావు హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయానికి గ్రామాల నుంచి వివిధ పనులపై వచ్చే రైతులకు ఉపయోగకరంగా సిమెంట్ బల్లలు ఉపయోగపడతాయని, వీటిని ఏర్పాటు చేసిన రోటరీ మరియు దాత లక్ష్మీనారాయణకు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అభినందనలు తెలిపారు. అనంతరం నిత్యం సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న గోరంట్ల లక్ష్మీనారాయణ ను రోటరీ సభ్యులు సత్కరించారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేద్దాం

పర్చూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడుఅయిన మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్చూరు నియోజకవర్గ పర్యటను మనమందరం కలిసి విజయవంతం చేద్ధామని మండల పార్టీ అధ్యక్షుడు షేక్



షంషుద్దీన్ పిలుపు నిచ్చాడు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నాయకులు సమావేశం నిర్వహించగా షేక్ షంషుద్దీన్ పాల్గొని మాట్లాడారు. తుఫాన్ కారణంగా నష్ట పోయిన రైతులను పరామర్శించి, నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ పర్యటన చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 9వ తేది శనివారం అనగా ఈ రోజు చంద్రబాబునాయుడు నియోజకవర్గ పర్యటన ఉంటుందని, టిడిపి నాయకులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, కొరిటాల సురేష్, హరిబాబు, సాహిర సుమన్, బ్రహ్మం, బుల్లిబాబు, రామారావు, శ్రీను, హరిప్రసాద్, రామకృష్ణ, జీవన్, గౌస్, సమీర్, చింపయ్య, నరేంధ్ర తదితరులు నాయకులున్నారు.

## భవిత పాఠశాలలో తానికొండ ఆధ్వర్యంలో అన్నదానం

పొదిలి,మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తానికొండ వెంకట్రావ్ కుమార్తె తానికొండ యామిని, లోకేష్ పెళ్ళి రోజు సంధర్భంగా శుక్రవారం స్థానిక భవిత పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భవిత చిన్నారులకు తానికొండ యామినీ,లోకేష్ దంపతులు చిన్నారులకు వాటర్ బాటిళ్ళు,స్టీల్ బాక్సులు, పెన్నులు, పుస్తకాలు,పలకలు అందజేశారు. కార్య క్రమంలో మండల విద్యాశాఖాధికారి మావిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి,ఎంఇవో 2 నాగలక్ష్మిలు హాజరయ్యారు.కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కల్లం సుబ్బారెడ్డి,కె యలమందారెడ్డి,జి శ్రీనివాసులు,ఆవులూరి యలమంద, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సామంతపూడి నాగేశ్వరరావు,బండి అశోక్,ేషక్ రసూల్,షేక్ బాజీకరిముల్లా,మహేష్,నరసింహారావు,భవిత పాఠశాల ఉపాధ్యాయులు షేక్ షాహిద,బెల్లంకొండ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే జగనన్నే మళ్ళీ సీఎం కావాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి రావాలని నాయకులు ఆకాంక్షించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమలో భాగంగా శుక్రవారం మండఅలంలోని కావూరివారిపాలెం సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైసీపీ జెండాను ఆవిష్కరించి, నాయకులు గౌరవ వందనం సమర్పించారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం లేకుండా ఉండాలంటే ముఖ్యమంత్రిగా తిరిగి జగనన్నే రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బుర్ల సాంబ శివరావు, బండారు శివపార్వతి, బోయిన కేశవులు, నాదెండ్ల కోటేశ్వరరావు, పాలిబోయిన పెద అంకిరెడ్డి, బుర్ల మురళీకృష్ణ, పర్వతనేని శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, గుంటూరు వెంకట సుబ్బారావు, శీలం వెంకటేశ్వరమ్మ, పృధ్వి ధనుంజయ్, కోటి రవి, పిట్టు పోలయ్య, కావూరి యాదాలరెడ్డి, దరబడి సురేష్, జోగి రెడ్డి, సుబ్బారెడ్డి, చప్పిడి రామచంద్రరావు, దుడ్డు మార్క్, గవిని కోటేశ్వరరావు, దబ్బకూటి శ్రీనివాసరావు, ఏపీఎం బూదాటి సుబ్బారావు తదితర నాయకులు, వాలంటరీలుతదితరులున్నారు.

## పగడ్బందీగా ఓటర్ల ఎంక్వయిరీని నిర్వహించండి

### - తహసిల్దార్ మధుసూదన్ రావు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఓటర్ల ఎంక్వయిరీని పగడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ పి.మధుసూదన్ రావు బిఎల్‌ఓలను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి బిఎల్‌ఓలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. చనిపోయిన వారి ఓటర్లను తొలగించలేదని పదేపదే వినతి పత్రాలు అందిస్తున్నారని దానిపై ప్రత్యేక ఎంక్వైరీ చేసి చర్యలు చేపట్టాలని తాసిల్దార్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలలో ఒక వ్యక్తికి రెండు కేంద్రాలలో ఓటు ఉంటే ఎంక్వైరీ చేసి ఒక ఓటును ఉంచి మరొక ఓటును తొలగించాలని తాసిల్దార్ మధుసూదన్ రావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి పలు సమస్యలపై తమ ప్రసంగాలలో సమావేశంలో వివరించారు. మండలంలో ముఖ్యంగా పేర్నమిట్ట పరిధిలోని మృతి చెందిన వారి ఓట్లను తొలగించలేదని మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి మండల టిడిపి



అధ్యక్షులు మద్దినేని హరిబాబులు సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో డిటి శాంతి కుమారి, సిపిఎం జిల్లా నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుంపా ఎలమందరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు తెల్ల మేకల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు కత్తినేని శ్రీనివాసరెడ్డి, నూకతోటి ఈశ్వరరావు, టిడిపి నాయకులు పి.నారాయణస్వామి చౌదరి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

# స్తంభాలు వేశారు... వీధి లైట్లు వేయరా...?

## మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ఆవేదన





కనిగిరి, మేజర్‌న్యూస్: మాచవరంలో విద్యుత్ స్తంభాలు వేశారు వీధి లైట్లు వేయరా అని 6 వార్డు కౌన్సిలర్ పి.రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. మున్సిపాలిటీ అత్యవసర సమావేశం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. మాచవరంలో సీసీ రహదారులు, డ్రైనేజి, ఆర్వో ప్లాంటు వంటి సమస్యలు పరిష్కరించాలని రాజశేఖర్ రెడ్డి కోరారు. పారిశుధ్యం నిర్వహణకు అవసరమైన కాంపాక్ట్ మిషన్ కు కేటాయించిన నిధులు ఎందుకు రద్దు చేసారని వైస్ చైర్మన్ పులి శాంతి ప్రశ్నించారు. 15 వార్డులో ఇద్దరు పారిశుధ్య కార్మికులు ఉంటే ఒకరు మాత్రమే వస్తున్నారని వృద్ధుడైన పారిశుధ్య కార్మికుడిని మార్చమంటే శానిటరీ ఇన్స్‌పెక్టర్ మార్చలేదని తనకు విలువ లేదా సమావేశానికి రావడం అవసరమా అని మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు ఆవేదన వ్యక్తం చేశారు. 5, 12 వార్డులలో గ్రావెల్ రహదారుల నిర్మాణానికి 5లక్షల వంతున కేటాయించి ఎందుకు పనులు చేయలేదని ప్రశ్నించారు.మున్సిపాలిటీలో వెనుక బడిన ప్రాంతాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తే వచ్చే ఎన్నికలలో ఉపయోగం ఉంటుందని లేక పోతే ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుందని కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్ అన్నారు. మున్సిపాలిటీలో యెంత నిధులు ఉన్నాయో తెలియజేసి దాని ప్రకారం సభ్యుల సూచనల మేరకు నిధులు కేటాయించాలన్నారు.అజెండా రూప కల్పన చేసే టప్పుడు ముందుగా సభ్యులకు తెలియజేస్తే అభివృద్ధికి సంభందించి ప్రతి పాదనలు ఇస్తామని చెప్పారు.20 వార్డులో ఎక్కువగా చిన్నారులు ఉండే ప్రాంతమని కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ పి.దీప కోరారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 4 కోట్లతో కాశీపురం, మాచవరం, దేవాంగనగర్, టకారిపాలెం, చింతలపాలెంలో పాత విద్యుత్ స్తంభాలు మార్చి విద్యుత్ సమస్యను పరిష్కరించామని మిగతా వార్డుల్లో విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తామని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం క్రింద మాచవరంకు 20 లక్షలు, 15 వార్డుకు 10 లక్షలు వంతున మంజూరు అయ్యాయని త్వరలో టెండర్లు పిలిచి సీసీ రహదారులు నిర్మిస్తామని తెలిపారు. మాచవరంలో కొత్త స్తంభాలకు వీధి లైట్లు వేసేదానికి పాత స్తంభాల పరికరాలు సరిపోలేదని కొత్తవి కొనుగోలు చేసి వీధి లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మున్సిపాలిటిని సభ్యుల సహకారంతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. మున్సిపాలిటీలో అభివృద్ధి, త్రాగునీరు సరఫరా పైపులైన్లు, మరమ్మత్తులు, పారిశుధ్యం నిర్వహణ వంటి అజెండాలోని 26 అంశాలను తీర్మానించి ఆమోదించారు.1 వార్డులోని వెంకటేశ్వర థియోటర్ వద్ద గల వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖకు సంభందించిన స్థలాన్ని ఆశాఖకు కేటాయించేందుకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో కమీషనర్ డివిఎస్ నారాయణరావు, కౌన్సిలర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులతో అభివృద్ధిపై శిక్షణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యాలయాలు ఇక నుంచి చేసే పని వాటి అభివృద్ధి ఆ గ్రామ సచివాలయం తో తీర్మానం చేసిన తర్వాత ఆ కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో పి.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఒకరోజు



శిక్షణ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ పరిధిలో ఏ పని అయినా ఏ పని అభివృద్ధి చేపట్టిన దానికి సంబంధించి పూర్తిగా తీర్మానం సచివాలయ సిబ్బందితో చేయించుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### - ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మిచాంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మండలంలోని తొర్రగుడిపాడు గ్రామంలో మిచాంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న మిరప తోటలను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పరిశీలించారు. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. వరితో పాటు మిరప, పొగాకు తదితర పంటలపై ప్రభావం చూపించి రైతులను నష్టపరిచాయి.



ప్రాథమికంగా షుమారు 250 ఎకరాలల్లో పంటలు ముంపునకు గురి కాగా జగనన్న ప్రభుత్వం నష్టపడ్డ ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తుందని, రైతులకు జగనన్న ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. మరో వైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పంట నష్టం అంచనా వేసేందుకు వ్యవసాయ, ఉద్యానశాఖలు సన్నద్ధమయ్యాయి. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు తదితరులు ఉన్నారు.



# శ్రీహరిహర క్షేత్రంలో నేడు శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు అధ్వర్యంలో చీమకుర్తి శ్రీహరిహర క్షేత్రంలో శనివారం రాత్రి హరిహర సుత అయ్యప్ప స్వామి వారి నగరోత్సవం మహాపడి భజన నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటలకు శ్రీ అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, గణపతి పూజ, మండపారాధన తదుపరి ఋత్వికుల వేద మంత్రాలతో మాజీమంత్రి శిద్దా రాఘవరావు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతాయని పేర్కొన్నారు.

**అయ్యప్పస్వామి నగరోత్సవం**

శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి ప్రారంభమై చీమకుర్తి ప్రధాన రహదారి కుండా మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. నగరోత్సవంలో చిన్నారుల జ్యోతుల ప్రదర్శన, భజనబృందాల భక్తి పాటలు, మహిళా భక్తుల కోలాటాలు,బాజా భజంత్రీలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు.

**మహాపడి భజన, స్వాములకు భిక్ష**

నగరోత్సవం అనంతరం రాత్రి 9గంటలకు సర్వ దీక్షాస్వాములు, అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, గురుస్వామి ఆధ్వర్యంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులచే శ్రీ అయ్యప్పస్వామి మహా పడి పూజ నిర్వహించనున్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బమ్మ ట్రస్ట్, శ్రీ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు అల్పాహారం, తీర్థప్రసాదాలు ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# అన్నదాతను ఆదుకోండి...!!

**మిచౌంగ్ తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయిన రైతాంగం**
**నీట మునిగిన పంట పొలాలు, దెబ్బతిన్న పంటలు**
**నష్టపోయిన ప్రతీ ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకోవాలి**
**తక్షణమే పంట నష్ట పరిహారం అందేలా చూడాలి**
**బోట్లు, వలలు దెబ్బతిన్న మత్స్యకారులను ఆదుకోవాలి**
**ఒంగోలు నియోజకవర్గంలో దొంగ ఓట్లను నియంత్రించండి**
**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు దామచర్ల జనార్ధన్ వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్‌తో నష్టపోయిన ప్రతీ ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ దినేష్ కమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తుఫాన్ కారణంగా ఒంగోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటల వివరాలను వినతి రూపంలో అందజేశారు. ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాను కారణముగా నష్టపోయిన మత్స్యకార గ్రామాలను పరిశీలించుటకు కొత్తపట్నం మండలంలోని కొత్తపట్నం, పల్లెపాలెం, ఈతముక్కల, రాజు పాలెం, మడనూరు గ్రామాలను తేదీ 06.12.2023న మరియు తేదీ 07.12.2023న ఒంగోలు రూరల్ మండల పరిధిలోని వలేటివారిపాలెం, కరవది, ఉలిచి, చేజర్ల, బొద్దులూరి వారి పాలెం, త్రోవగుంట గ్రామాలలో పర్యటించాను. అక్కడి రైతులు చాలామంది పొగాకు, శనగ, వరి, మిర్చి, జూట్ పంటలను సాగుచేస్తున్నారు. ఈ మిచాంగ్ తుఫాను కారణంగా పంట నష్టం జరిగి, రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారన్నారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒంగోలు రూరల్ మండలంలో రైతులు టుబాకో పంటను సుమారు 510ఎకరాలలో మిర్చి పంటను సుమారు 55ఎకరాలలో, శనగపంటను సుమారు 50ఎకరాలలో, వరి పంటను సుమారు 25 ఎకరాలలో, జూటు పంటను 60 ఎకరాలలో పంట నష్టం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి, రైతుల అభిప్రాయాలను తెలుసుకొని వాటిని విశ్లేషించగా ఒంగోలు నియోజకవర్గంలో అన్ని పంటలు కలుపుకొని,సుమారు 700ఎకరాలలో మాండూస్ తుఫాను మూలంగా పంట నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఒక ఎకరానికి గాను సుమారు టుబాకో రైతుకు రూ 25 వేలు, మిర్చి రైతుకు రూ.35వేలు, శనగ రైతుకు రూ.15వేలు, వరి రైతుకు రూ.15వేలు, జూటు రైతుకు రూ.10వేలు మేర నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా ఒంగోలు నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని, వాటిని గుర్తించి తీసివేయాలని కలెక్టర్‌ను కోరారు. సుమారు నియోజకవర్గంలో 18000 దొంగ ఓట్లు ఉన్నట్లు మా దృష్టికి వచ్చినట్లు కలెక్టర్‌కు వివరించారు. దామచర్ల వెంట టిడిపి పార్టీ ముఖ్య నేతలు, రైతులు ఉన్నారు.

**డిమాండ్స్ ఇవే...**

1. నష్టపోయిన పొగాకు రైతులకు ఒక్కో ఎకరాకు రూ 25 వేలు రూపాయల చొప్పున టుబాకో బోర్డు నుండి గాని, రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని ఇప్పించాలి.
2. అలానే కౌలు రైతులకు రూ 25 వేలు రూపాయలు నష్టపరిహారం, రూ 23 వేలు రూపాయలు కౌలుతో కలిపి రూ.48వేలు అందించాలి.
3. శనగ రైతులకు రూ.15వేల నష్టపరిహారంతో పాటు పూర్తి సబ్సిడీతో కూడిన విత్తనాలను అందించాలి. అలానే కౌలు రైతులకు రూ.15 వేలు నష్టపరిహారం రూ.23వేలు కౌలుతో కలిపి రూ.38వేల అందించాలి.
4. వరి పంట రైతులకు ఒక ఎకరానికి 15 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.
5. మిర్చి రైతులకు ఒక ఎకరానికి రూ.35 వేలు నష్టపరిహారం చెల్లించాలి. అలానే కౌలురైతులకు రూ.35వేలు నష్టపరిహారం, రూ.23వేలు కౌలుతో కలిపి రూ.58వేలు అందించాలి.
6. మిచాంగ్ తుఫాను మూలంగా నష్టపోయిన మత్స్యకారులకు దెబ్బతిన్న బోట్లకు రూ 2 లక్షల రూపాయలు, పూర్తిగా దెబ్బతిన్న బోట్లకు 95శాతం సబ్సీడీ క్రొత్త బోట్ల కొనుగోలుకు 80 శాతంతో అందించాలి.
7. అలానే దెబ్బతిన్న మత్స్యకారుల వలలకు రూ 25 వేల రూపాయలు, కొత్త వలలు కొనుగోలుకు 75శాతం సబ్సీడీ అందించాలి. అలానే ఈ తుఫాను మూలంగా దెబ్బతిన్న ఇంటికి 20 వేల రూపాయలు నష్టపరిహారాన్ని అందించాలి.
8.పంట నష్టపోయిన రైతుల పొలాలను సంబందిత అధికారులతో పరిశీలన చేయించి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే రైతులకు నష్టపరిహారంతో పాటు, మత్స్యకారులకు కూడా న్యాయం చేయగలరని విజ్ఞప్తి.

# షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి పథకాల అమలుకు చర్యలేవి?

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత 5 సంవత్సరాలలో నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు ఎంతమందికి రాయితీ అప్పులు ఇచ్చారు, మంజూరు చేసిన మొత్తం గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయక మంత్రి రేణుక సింగ్ సరుత వివరణ ఇచ్చారు. దేశంలో సెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కొరకు గత 5 సంవత్సరాలలో నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు టర్మ్ లోన్ పథకం, ఆదివాసి మహిళా స్వశక్తికరణ్ యోజన పథకం, మైక్రో క్రెడిట్ పథకం, ఆదివాసి శిక్షా రిన్ యోజన పథకం అమలుచేయుచున్నారని, ప్రతి యూనిటుకు, గ్రూపులకు మరియు వ్యక్తులకు ఆచరణీయ ప్రాజెక్టులు, చిన్న అవసరాలు, చదువులకు వాటి విలువలను బట్టి రూ. 50 వేల నుండి రూ.50లక్షల వరకు 90శాతం అప్పు క్రింద ఆర్థిక సహాయం మంజూరు చేయబడునని, మిగతా పది శాతం సబ్సిడీ మంజూరు గాని లేక ప్రమోటర్ స్వంతంగా భరించడం గాని ఉంటుందని తెలిపారు. 2019-20లో 1,20,831 మందికి రూ. 285.37 కోట్లు, 2020-21లో 1,69,539 మందికి రూ 367.90 కోట్లు, 2021-22లో 1,65,101 మందికి రూ.272.92 కోట్లు, 2022-23 లో 72,992 మందికి రూ.299.29 కోట్లు, 2023-24 లో (31-10-2023 నాటికి) 27,662 మందికి రూ.117.58 కోట్లు అర్హులైన లబ్దిదారులకు వారి యూనిట్లకు, చిన్న అవసరాలకు చదువులకు మంజూరు చేయబడిందని కేంద్ర మంత్రి తెలియజేశారని ఒంగోలు మాగుంట కార్యాలయం నుండి ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# పోలీసు సిబ్బంది సమస్యలకు సత్వర పరిష్కారం

## - 'పోలీస్‌సంక్షేమదివస్'లో జిల్లాఎస్పీ మలికగర్గ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మలిక గర్గ్ 'పోలీస సంక్షేమ దివస్' (గ్రీవెన్స్ డే)ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్‌లు వారి డిజస్టర్, సస్పెండ్ నుండి రిలీవ్, డిస్ట్రిక్ట్ ట్రాన్సుఫర్, మ్యూచువల్ బదిలీ, ఇతర సమస్యలు గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, డిపిఓ ఏవో యం. సులోచన, ఐసీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, ఆర్‌ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులను ముంచింది

## పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే అనగాని



రేపల్లె మేజర్ న్యూస్: ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులను నిండా ముంచిందని, షరతులు లేకుండా రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నల్లూరుపాలెం,పోతుమేరక, కైతేపల్లి అడ్డరోడ్డు, వడ్డివారిపాలెం గ్రామాలలో తుఫాను కారణంగా వరి పంట నష్టపోయిన రైతులను శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ మేరకు నీటిలో నానుతున్న వరి పైరుకు చూసి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రైతుల రెక్కల కష్టాన్ని తుఫాన్ తుడిచిపెట్టి, కష్టనష్టాలను మిగిల్చిందని ఆవేదన చెందారు. అప్పులు చేసి ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు పొలాల్లోనే పనికిరాకుండా పోవటానికి లోపభూయిష్ట మైన పాలన అని విమర్శించారు. తుఫాన్ వల్ల రైతులపై మరింత అదనపు వ్యయభారం పడిందన్నారు. నీటిపారుదల శాఖ సకాలంలో డ్రెయినేజి పనులు పూర్తి చేసుంటే చాలావరకు రైతులకు ఇబ్బంది ఉండేది కాదన్నారు. ఎక్కడికక్కడ డ్రెయిన్లు పూడిక నిండి ఉండటంతో నీరుకదిలే పరిస్థితులు లేక పంటలకు మరింత నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌కు దెబ్బతిన్న పంటను కాపాడు కోవడం రైతుకు తలకు మించిన భారంగా మారిందన్నారు. డ్రైనేజీలు, కాలువలకు మరమ్మతుల్లో నిర్లిప్తంగా వ్యవహ రించటంతో తూటుకాడ అడ్డుపడి వేల ఎకరాల్లో పంటనష్టానికి కారణం అయ్యాయన్నారు. పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) పంతాని మురళీ ధర రావు,దండమూడి ధరణి కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**VASAVI COLLEGE OF PHARMACY**
(Approved by PCI, Affiliated to SBTET, AP)
Kandulapuram, Cumbum, Prakasam District, AP
Contact - 8499067181, 9853172777, 9866486181, 9347622006
Mail-vasavichm@gmail.com website - www.vasavicollegeofpharmacy.com
Notification for spot admission in D.Pharmacy for the academic year 2023-24

Diploma in Pharmacy (D.Pharmacy) Spot and Management seats are vacant interest candidates submit their application along with all certificate zerox copies on or before 12th December 2023 office of Vasavi College of pharmacy Cumbum, Prakasam District, Andhra Pradesh or mail to vasavichm@gmail.com or post in www.vasavicollegeofpharmacy.co.in

VACANT POSITION - 59

| Seat Category | No of Seats Vacant |
|---|---|
| OC_GEN_UR | 59 |

Place - Cumbum
Date - 07th December 2023

Principal
Vasavi College of Pharmacy

# దెబ్బతిన్న ఉద్యాన పంటలను పరిశీలించిన అధికారులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను వల్ల కురిసిన వర్షాల నేపథ్యంలో ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం మండలంలోని పెద్ద బొమ్మలాపురం, నల్లగుంట్ల గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న అరటి, మిరప పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. మిరప పంట కు 19:19:19 లేదా 13-0-45 లేదా యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారి చేయాలని తెలిపారు. వాలిపోయిన, పడిపోయిన మొక్కలను మట్టి ఎగదోసి చక్కగా నిలబెట్టాలని సూచించారు. ఈ వర్షం వలన భూమిలోని సూక్ష్మ పోషకాలు అందుబాటు లేకుండా పోతాయని కావున రైతులు సూక్ష్మ పోషకాలు మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున వారం వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. పొలంలో నీరు నిలవడం వలన ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి లేదా రిడోమిల్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి మొక్కల మొదలుదగ్గర పోయాలని తెలిపారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడం వలన ఆకుమచ్చ తెగులు బూజు తెగులు ఆశించే అవకాశం ఉందని ఆకుమచ్చ తెగులు నివారణకు మ్యాంకోజెబ్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని, బూజు తెగులు నివారణకు డైమిథోమార్ఫ్ 1.5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కొమ్మ ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా క్యాబ్రియో టాప్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. బొప్పాయి పంటలో అధిక వర్షాల వలన ఆకులు పసుపు రంగులోకి మారడం కాండం కుళ్ళు వంటి లక్షణాలు ఉన్నట్లయితే రిడోమిల్ 2 గ్రాములు లీటర్ నీటికి లేదా ఎలైట్ రెండు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి మొక్క మొదల్లో పోయాలని తెలిపారు. అరటిలో గాలిలో అధిక తేమ శాతం వలన సిగతోక ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది కావున ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ తుఫాను వలన కురుస్తున్న అధిక వర్షాలు నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా అధికారులకు తెలియజేస్తున్నామని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఆర్బికే సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేస్తున్నామనిపై అధికారులకు తెలియపరుస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ సందర్శనలో రైతులు ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

## కందిలో యాజమాన్య పద్దతులు పాటించాలి

పొదిలి,మేజర్‌న్యూస్ : కంది పైరులో రైతులు మేలైన యాజమాన్య పద్దతులు వ్యవసాయాదికారి షేక్.జైనులాబ్దిన్ సూచించారు. శుక్రవారం మండలంలోని మాదాలవారిపాలెంలో పొలం పడి కార్యక్రమం జరిగింది. యాజమాన్య



పద్దతులు పాటించటం ద్వారా తక్కువ పెట్టుబడితో, నాణ్యతమైన అదిక ఉత్పత్తులు పొందవచ్చని ఆయన తెలిపారు. సమగ్ర సస్య రక్షణచర్యల గురించి వివరించారు. విత్తన శుద్ధి, అంతర పంటల సాగు, పంట మార్పిడి, కంది సాగు చేలో నాలుగు చాల్లు రక్షక పంటగా జొన్న సాగు చేపట్టాలన్నారు. ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేప గింజల కషాయం తయారీ, వాడేపద్దతుల గురించి తెలిపారు. మారుకా మచ్చల పురుగు, కాయతొలుచు పురుగు నివారణపద్దతుల గురించి చెప్పారు.

## డ్రైనేజీ నిర్మాణం త్వరగా పూర్తి చేయండి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పట్టణంలో ప్రధాన కూడలి వద్ద జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సూచించారు. స్థానిక మసీదు సెంటర్ వద్ద



జరుగుతున్న డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కరణం బలరాం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మున్సిపల్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేసి, ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా డ్రైనేజీతో పాటు సీసీ రోడ్డు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, గోసాల అశోక్, దేవరపల్లి నరేష్, మున్సిపల్ డీఈ పి యేసయ్య, ఏఈ కట్టా రవి తదితర నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగు నీరు చేరకుండా చూడండి

చీరాల, మేజర్ న్యూస్: పంట కాలువలోకి మురుగునీరు చేరకుండా చూడండి సార్ అంటూ జహుజన సమాజ్ పార్టీ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అంద జేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం బీఎస్పీ నాయకులు మున్సిపల్ కమీషనర్ కె రామచంద్రారెడ్డిని కలుసుకుని వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భం గా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ దండుబాటలో ఉన్న పంట కాలువలోకి మురుగు నీరు వచ్చి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు నీరు చేరిన పంట కాలువలో నీటిని పంటలకు మళ్లిస్తే పంటలు పాడవుతున్నాయని, ఈ నీటిని జీవాలు తాగడం వలన అవి మరణిస్తున్నాయని ఆందోళణ వ్యక్తం చేశారు. ఈ సమస్య ను వెంటన పరిష్కరించాలని బీఎస్పీ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేసి, విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పీ కన్వీనర్ కాటి మార్క్, జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ బాజి షరీఫ్, కలామ్, ఘోర తదితరులున్నారు.

**-ప్రెస్ క్లబ్‌ను ఏర్పాటు చేయించండి:**

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకువచ్చే జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని బీఎస్పీ నాయకులు మున్సిపల్ కమీషనర్ కె రామచంద్రారెడ్డిని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కమీషనర్ ఛాంబర్‌లో బీఎస్పీ అధికారులు మర్యాద పూర్వకంగా కలుసు కుని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయించాలని వినతిపత్రాన్ని అందజేశారు.గతంలో అన్ని పత్రికల ప్రింట్ అండ్ ఎల్‌క్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కార్యాలయాలు ఉండేవి అని, ప్రస్తుతం కార్యాలయాలు అన్ని తొలగించబడ్డాయని గుర్తు చేశారు. ఎండ, వాన, చలిసమస్యలను ఎదుర్కొంటూ జర్నలిస్టులు వార్తలను సేకరిస్తున్నారని, వారి సమస్య లను పరిష్కరించి, కావల్సిన వసతులు కల్పించాలని బీఎస్పీ నాయకులు కమీషనర్‌ను కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు గుర్తు చేశారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ఇక్కట్లు

చీరాల, మేజర్ న్యూస్: ప్రభుత్వం వినూత్నంగా రూపొందించిన ఏపీ మోడల్ స్కూల్ పరిస్థితి అధ్వానంగా తయారు అయ్యి విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని బుర్లవారిపాలెం గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ చుట్టూ వర్షం నీరు చేరి విద్యార్థులు రాకపోకలుసాగించేందుకు



పలు ఇబ్బందులు పడుతున్నారని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. వర్షం కురిస్తే మోకాళ్ళ లోతు నీటిని స్కూల్ వెళ్ళాల్సి వస్తుందని, రాత్రి సమయాలలో విష సర్పాలు సంచరిస్తున్నాయని, నిల్వ ఉన్న నీటి నుంచి దుర్గంధం వస్తుందని దీంతో విద్యార్దులు పాఠశాలకు రావాలంటే భయపడుతున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



## డాక్టర్ పాలేటి తుఫాన్ నష్ట ప్రాంతాల పరిశీలన

చీరాల, మేజర్ న్యూస్: మాజి మంత్రి డాక్టర్ పాలేటి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పలువురు నాయకులతో కల్సి పరిశీలించారు. మండలంలోని బోయినవారిపాలెం, ఉత్తర-దక్షిణ వైపు పంట పొలాలతో పాటు పలు ప్రాంతాలను డాక్టర్ పాలేటి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రొంపేరు కుడి-ఎడమ కాలువను, సాకి వాగును, స్టువర్ట్‌పురం ఛానెల్‌ను పరిశీలించి, ఆయా ప్రాంతాలలో పంట పొలాల నష్టాన్నిరైతు లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రాకుల శ్రీనివాసరావు, బోయిన శ్రీనివాసరావు, బోయిన కేశవులు, చప్పిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సి.హెచ్.ఓ.(కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్) మాధ వరావు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న వివరాలు 9వ తేది నిప్పట్లపాడు (ఎస్సీ కాలనీ) , 12వ తేది అయ్యపురాజుపాలెం (ఎస్సీ కాలనీ), 9వ తేది పాటిమీదపాలెం (ఎస్సీ కాలనీ) , 11వ తేది మర్రిచెట్లపాలెం (ఓ.సి. కాలనీ) , 12వ తేది మర్రిచెట్లపాలెం (ఎస్సీ కాలనీ) , 9వ తేది ఎర్రగుడిపాడు (ఎస్సీ కాలనీ), 9వ తేది పల్లామల్లి (ఎస్సీ కాలనీ) , 9వ తేది మర్రిపాలెం (పంచాయతీ కార్యాలయం) , 11వ తేది గోనుగుంట (ఎస్సీ కాలనీ) , 12వ తేది గుడిపూడివారిపాలెం (ఎస్సీ కాలనీ) , 13వ తేది మర్రిపాలెం (ఓ.సి.కాలనీ) , 14వ తేది జి.వి.పాలెం మిట్ట , 15వ తేది ముప్వావారిపాలెం ఎస్సీ కాలనీ , 9వ తేది కంభంపాడు (ఎస్సీ కాలనీ) , 11వ తేది కంభంపాడు (సచివాలయం) , 12వ తేది రాజుపాలెం (అంగన్‌వాడీ) , 13వ తేది రామతీర్థం (కాలనీ) , 9వ తేది జి.ఎల్.పురం ఎస్సీ కాలనీ , 11వ తేది పుట్టచెరువుపాలెం ఓ.సి.కాలనీ , 9వ తేది ఓబచెత్తపాలెం (గుడివద్ద) , 11వ తేది బక్కిరెడ్డిపాలెం (పంచాయతీ) , 9వ తేది మైలవరం (ఎస్సీ కాలనీ) , 11వ తేది పులికొండ (ఓ.సి.కాలనీ) , 9వ తేది రంగసాయిపురం (ఎస్సీ కాలనీ) , 11వ తేది గాడిపర్తివారిపాలెం (ఓ.సి.కాలనీ) , 12వ తేది ఇలపావులూరు, 13వ తేది గోనేపల్లివారిపాలెం, 11వ తేది మంచికలపాడు (ఓ.సి.కాలనీ) , 13వ తేది చీమలమర్రి, 13వ తేది రెడ్డినగర్, 11వ తేది కె.వి.పాలెం (కమ్యూనిటీ హాలు) , 12వ తేది ఏలూరివారిపాలెం (పంచాయతీ ఆఫీసు) , 13వ తేది కె.వి.పాలెం (సచివాలయం) , 11వ తేది బండ్లమూడి, 11వ తేది కె.అగ్రహారం, 9వ తేది చంద్రపాడు (ఓ.సి.కాలనీ) , 11వ తేది పులివారిపాలెం , 12వ తేది నేకునంబాదు గ్రామాలల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు సి.హెచ్.ఓ.మాధవరావు తెలిపారు.



## గొలమారి వెంకటేశ్వర్ రెడ్డికి జంకె నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టమీదిపల్లి గ్రామంకు చెందిన గొలమారి వెంకటేశ్వరరెడ్డి అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. వారి భౌతికకాయాన్ని జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

